# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక



## జాతీయగీతము

జనగణమణ అధినాయక జయహే

భారత భాగ్య విధాతా

పంజాబ, సింధు, గుజరాత, మరాఠా

ద్రావిడ, ఉత్కళ, వంగా !

వింధ్య, హిమాచల, యమునా, గంగా

ఉచ్చల జలధి తరంగా !

తవ శుభనామే జాగే !

తవ శుభ ఆశిష మాగే !

గాహే తవజయ గాథా !

జనగణ మంగళ దాయక జయహే

భారత భాగ్య విధాతా !

జయహే! జయహే! జయహే !

జయ జయ జయ జయహే !

**India 60th Independence Day**
**August 15 (1947 - 2007)**

Visit TFAS Home Page http://www.tfas.net July – August 2007

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Satya Nemana**
**32 Orchard Avenue West**
**Holmdel, NJ 07733**

PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick,
NJ 08901

[redacted]

**Return Service Requested**

# Booming Investments!!

# Hyderabad Properties!

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors,** promoted by **NRIs from USA,** has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad properties**

## *Hyderabad: The Most happening metropolis in India*

1. Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam etc., are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.
2. Here comes the Fab City & many others in IT, BPO, Education and Research.
3. The Wall Street Journal (The most prestegious business news daily in the world) identified *Hyderabad as the city to grow.*
4. Home for ISB, IIIT, JNIDB, Dr. Reddy Labs,Bio-Technology Park etc.

## *Invest in Hyderabad and get Profited !!!*

* Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse **www. lakshmirealtors.com** and click on the "plots near Shamshabad" for full information

***Maintanance of Properties in Hyderabad:** We do rent out, collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **We protect your properties!**

***Correspond:***
**buy_sell@lakshmirealtors.com**

*Lakshmi Realtors*

*India:* 8-3-945/A/12 Nagarjuna Nagar,
Ameerpet, Hyderabad - 73, A.P., India
**Tel:** 1-248-432-1850 (VOIP)
or 011-91-40-66615573 /72

*USA:* 32969 Hamilton CT # G 100,
Farmington Hills, MI - 48334.
**Tel:** 1-248-324-0656.
or 011-91-40-66615573 /72

**Our website:** www.lakshmirealtors.com

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 24 సంచిక : 4

జూలై - ఆగస్టు 2007

**Editor:** **Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: Murty Bhavaraju, 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri



**Board of Trustees 2006 & 2007**

**President**
***Ramakrishna Eleswarapu***
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
***Dr. Sunita Kanumury***
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
***V. Kumar Utukuri***
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
***Rohinikumar Vemula***
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
***Mr. Sudhakar Rayapudi***
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
***Premanand Nandiwada***
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
***Satya Nemana***
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
***Anantha Sudhaker Uppala***
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
***Pathanjali Kadiyala***
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
***Mr. Dama Venkaiah***
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**


## మా మాట

ఈమధ్య డా. జనని, కృష్ణ గార్ల ఇంటిలో డా. మేడసాని మోహన్ గారు మను చరిత్ర, శృంగార నైషధం, ఆముక్త మాల్యద, మహాభారతం కావ్యాల మీద పది రోజులు మాట్లాడారు. ఎన్నోపద్యాలు పుస్తకం చూడకుండానే చెప్పుతూ, కళ్ళకు కట్టినట్టు కథలలో ఘట్టాలు వర్ణిస్తూంటే మేమంతా వింటూ ఏదో లోకంలో ఉండిపోయాం ప్రతి రోజూ రెండు, మూడు గంటలు. తెలుగు భాష, తెలుగు కావ్యాల, తెలుగు కవుల గొప్పదనం మాకు చవి చూపించారు కొద్ది గంటలలోనే. వారి అష్టావధానాలు, శతావధానాలు విన్నాను, చూశాను కాని డా. మేడసాని మోహన్ గారు గొప్ప కావ్యాలమీద మాట్లాడడం ఇప్పుడే విన్నాను. ఏర్పాట్లు చేసిన జనని, కృష్ణ గార్లకు తెలుగు జ్యోతి సారస్వత పత్రిక తరఫున కృతజ్ఞతలు.

****

మనం కూడా తెలుగు జ్యోతిని web magazine గా మార్చాలా అని అడిగిన ప్రశ్నకు నాకువచ్చిన మరొక జవాబు: Indianapolis నుంచి శారదా ప్రభాకర్: మనవాళ్ళు, మనభాష మనకు తెలిసిన, మెచ్చిన "తెలుగు జ్యోతి" కొన్ని వేల యోజనాల దూరములో నున్న మన తెలుగు శైలిని మరచి పోలేదన్న నగ్న సత్యాన్ని గుర్తుకి తెచ్చే చక్కని పుస్తకము. ఖర్చు ఎక్కువనుకుంటే సంవత్సరానికి ఆరు బదులు నాలుగే పత్రికలు పుస్తక రూపములో ప్రచురించ వచ్చని నాఉద్దేశము, కాని web magazine మాత్రమువద్దు !

-- **భావరాజుమూర్తి**

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From the President | 5 |
| Learning Telugu – Radhika Sastry | 5 |
| గీత - యేలూరిపాటి ఆంజనేయశర్మ | 7 |
| మెఱుపులు -- వేమూరి వేంకట రామనాథం | 9 |
| కులదీపకుడు - నిడదవోలు మాలతి | 13 |
| వేదన - సి. ఎస్. రావు | 17 |
| చిత్రకారుడు-చిత్రకళ-యస్.వి.రామారావు | 19 |
| పడమటిసంధ్యారాగం-జి.వి.ఆర్.కె.శర్మ | 25 |
| అమ్మో!తెలుగువాడు-డా.సుదర్శన్ రాజ్ | 28 |
| Gotra – Ravindra Nath Guthikonda | 30 |
| మార్కెట్ సర్వే - వంగూరి చిట్టెన్ రాజు | 34 |


ముఖచిత్రం:
శ్రీరామా బుక్ డిపో తెలుగు వాచకం నుంచి


See page 5 for advertisement donations. The articles published and the views expressed are those of the of the authors onlv and not necessarilv reflect the opinions of either the editors or TFAS.

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



Lowest Prices Around!

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

Free Estimates!

Quality Service!



www.globalmdservices.com

**Phone:** 732-616-5228
**Fax:** 253-660-5228
E-mail: victor.mitra@gmail.com

# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**
**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

## From the President......

In the last two months we have had a lot of activity of interest to the Telugu community. Let me begin with an excerpt from the New York Times of July 22, 2007: "Since the World Chess Federation began ranking players more than 40 years ago, only one woman, Judit Polgar of Hungary, has been in the top 100.

**Humpy Koneru, a 20-year-old from India, may be poised to break into the elite ranks.** She is now the No. 2 woman in the world, one of just 10 to earn the title of grandmaster, which she did at 15 years 2 months, three months younger than Polgar was when she earned the title. Over the last 18 months, she has played a number of strong tournaments against men, including the second section of the elite Corus tournament in 2006, with good results.

Two weeks ago, in a field with 13 grandmasters, she tied for first at the Kaupthing Open in Luxembourg with Hannes Stefansson of Iceland. Going into the last round, she was in a six-way tie for first, but beat Sebastian Siebrecht of Germany.

It is great achievement by a Telugu girl. We are all proud of her. It is worth noting that this is "home grown talent" since her father is her coach and she has no professional coaches so far. Hats off to her father too!

The South Asian movie festival was held in New Brunswick on June 10th and 11th. Several films from the subcontinent and films produced by persons of Asian origin in the US and Canada were showcased. A feature film "Waking Dreams" written and directed by Deepika Daggubati won the "Best Film" award at the festival. Deepika was born in India and raised in Texas and graduated from Georgetown University and California Institute of the Arts. One more great accomplishment by a Telugu girl! We will invite her to a TFAS event.

TFAS picnic on July 22 was very well attended. There were a lot of new faces and quite a lot of children too. My thanks to the trustees and Girija Kolluri and Syamala Jonnalagadda for their help with the various activities that were real crowd pleasers.

TANA convention in Washington DC was also very well attended. This was a turning point in the history of TANA as Bill Clinton delivered the keynote address. Quite a few remarked that it is a recognition of the growing clout of Indians in general and Telugus in particular with the political establishment in the US.

Mark the calendar for the Deepavali function on November 18.

Please update your e-mails and contact info by connecting to our website; We don't want you to miss any events.

**-- Eleswarapu Ramakrishna**

## Learning Telugu - Fun or Punishment?

I read in the last two issues of Telugu Jyothi, on learning Telugu and a response by Dr. Akkaraju Sarma. This issue of learning one's own mother tongue and other arts and heritage has been there as far as I can think off. When we came as immigrants to this country, our primary objective was to have higher education. As that goal was achieved, we started working and slowly settled in U.S and made this land of opportunity as our home. We started having associations at local and national level with the aim of keeping our Indian heritage, culture, arts, literature, etc. Many of us went through this issue of teaching Telugu to our children just as this young parent is doing now. We tried to have Sunday schools to teach Telugu to our children. It was fun to teach (I was one of those teachers) and children seemed to enjoy. But there was no force from parents to make their kids learn the language. They did learn to read and write Telugu well. It was a compliment to me when one young bride in her wedding reception introduced me to her bridegroom as her Telugu teacher!

None of the parents of my times pushed or punished their kids to learn Telugu. All those "kids" are doing fine with their lives. Some can speak Telugu fairly well. Some moderately well and some do not either because they do not have interest or ability. I personally feel being able to speak Telugu or otherwise with our children should not be a matter for concern. There are bigger issues that we as parents are confronted with, and see our children are free from those undesirable trends. We should feel happy and be proud that our children know the values in life and know what is right and what is wrong. I would be proud as a parent if they are considerate and compassionate to fellow human beings.

Many Americans are learning Sanskrit language through English medium and they are understanding and appreciating our culture and heritage. What is wrong if our children do the same? As our concerned young parent rightly pointed out, children of our families in India speak mostly English and if they talk in Telugu, it will not be too much far off from our children's skills. My niece told me during one of my visits to India that her dad bought a silver bowl in exchange for used clothes! I asked her again to make sure that I heard it right. She very affirmatively said that it is so. Later I realized that what she thought of as silver is what we used call "German silver" (aluminum)!

While teaching children one's own language is good when they are young, children can learn better if it is taught like it is a fun thing to do but not forcing it on the child and threatening with punishment. That may result in loss of interest or even aversion to the very cause. While I fully agree with Dr. Akkaraju Sarma that learning any language as a child is easy to learn and retain those skills later in life, there is no reason why we can not cultivate those skills later in life as we feel the need or interest to learn. My daughter learnt Telugu, Hindi, French, Russian, German and some working knowledge of Japanese during her school years. I do not know how much she retained or otherwise, but one thing I can tell and am proud of - she could write her three month old child's name in Telugu, may be with the help of a dictionary!

**Radhika Sastry, Orefield,PA**

**Annual Advertisement Rates**

Half page inside: $200 (one issue: $50)
Half page inside ad and sponsor half page for articles): $300
Full page inside: $400 (one issue: $100)
Full page inside front or back cover: $500
Full page outside back cover: $600
Sponsorship without advertisement:
Full page per year: $200; Full magazine per issue: $600
Thanks for sponsoring full page for a year with a contribution of $200:

- ✓ Radha Narumanchi in honor Carnatic musicians.
- ✓ Vaidehi Sasidhar in memory of her grandmother Chepuru Saraswati Devi.
- ✓ Bharati Bhavaraju in memory of her parents Turaga Ramarao and Lalita.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

- *FILLINGS
- *ROOT PLANING
- *CROWNS & BRIDGES
- *LAMINATES
- *ROOT CANAL
- *WHITE FILLINGS
- *DENTURES
- *WHITENING
- * FLOURIDE TREATMENT
- *EXTRACTIONS
- *PARTIALS
- *BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

- * Quality care
- * Friendly & Family Atmosphere
- * Emergencies seen the same day
- * Seniors citizen discounts
- * Most Insurances accepted
- * Convenient Hours
- * Saturday Appointments
- * Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

**PROGRESSIVE REALTY PARTNERSHIP**

**Dr. H. S. Gopalaswamy**
33 King Arthur Ct., New City, NY 10956
Phone: (845) 708-0011

**Mr. Venkaiah Dama**
143-02 45th Ave. Flushing, NY 11355
Phone: (718) 886-1034

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

| Associates | Investors |
|---|---|
| Disbursement 8%/year | Corporate and personal guarantees |
| Tax benefits & Equity Build up | for principal with up to 10% return |
| Capital gains | Term two to three years |


## గీత - పాలనాదక్షత

- యేలూరిపాటి ఆంజనేయశర్మ

భారతగాధ తెలియని భారతీయులెవరు? ధర్మానికి అధర్మానికి జరిగే ఘర్షణలో ధర్మానిదే అంతిమవిజయమనే భారతీయ విశ్వాసాన్ని విశ్వానికి చాటిచెప్పిన కథ భారతగాధ. దుర్యోధనుడు ధృతరాష్ట్రుని సాకార ఆకాంక్ష. ఆకాంక్షలకు అడ్డములు ఆంక్షలు. ధర్మరాజు ధర్మం నిర్ణయించిన ఆంక్ష. ఆంక్షలకు, ఆకాంక్షలకు సంఘర్షణ అనివార్యమైంది. సంఘర్షణ స్వరూపం సంగ్రామం. కౌరవ, పాండవ సంగ్రామం అనివార్యమైంది.

యుద్ధం ఆపటానికి జరగవలసిన ప్రయత్నాలన్నీ జరిగాయి. సాక్షాత్తు శ్రీ కృష్ణభగవానుడు శాంతికోసం ప్రయత్నించాడు. ఫలించలేదు. యుద్ధం తప్పలేదు. యుద్ధరంగంలో 18 అక్షౌహిణుల సైన్యం మోహరించి ఉంది. ఉత్సాహంతో, ఉద్రేకంతో ఉద్వేగంతో ఉరకలెత్తటానికి సిద్ధంగా ఉన్నారు సైనికులు. సైనికుల రక్తంతో ఎఱ్ఱబడటానికి సిద్ధంగా ఉంది యుద్ధభూమి. ఈ యుద్ధాన్నంతా ఇంట్లోంచే "చూసే" ఏర్పాటు వ్యాసుని సహకారంతో చేసికొన్నాడు ధృతరాష్ట్రుడు. కళ్ళు సంజయుడివి. ధృతరాష్ట్రుడు జిజ్ఞాసతో, ఆతురతతో అడిగాడు,

"ధర్మక్షేత్రేకురుక్షేత్రే సమవేతాయుయుత్సవః
మామకాఃపాండవాశ్చైవ కిమకుర్వతసంజయ"

(సంజయా, ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో యుద్ధసన్నద్ధులైన నావాళ్ళు (మామకాః), పాండవలు ఏమిచేసారు?)

ఇక్కడ 'ధర్మక్షేత్రే' అంటూ ఆరంభించిన ధృతరాష్ట్రునికి అక్కడ ధర్మమే గెలుస్తుందని తెలుసు. అయితే తనదే ధర్మం అనుకొన్నాడు. తప్పు ఆలోచించే ప్రతివాడు తనది తప్పని ఒప్పుకోడు.

దాన్ని ఒప్పుగా చూసే ప్రయత్నం చేస్తూనే ఉంటాడు. ఎక్కడో ఒకచోట దొరికిపోతూనే ఉంటాడు.

ఇక్కడ "మామకాః" అనటంలోనే ధృతరాష్ట్రుని మనోగతం అవగతమౌతోంది. 'నాది' అనుకుంటే తప్పు లేదు. 'నాదే' అనుకొంటేనే ముప్పంతా. ధృతరాష్ట్రుడు అనివార్యపరిస్థితుల్లో తాత్కాలికంగా గద్దెనెక్కినవాడు. రాజ్యం నాదే అనుకున్నాడు. కథని చమత్కారంగా తెలివిగా సాగించాడు. కళ్ళుమూసుకోలేనక్కర్లేనివాడు కనుక పాలు త్రాగుతూ తన్నెవరూ చూడలేదనుకొన్నాడు. అతని మాటలపొందికకు మారాడలేని పరిస్థితులలో భీష్మాదులు జరుగుతున్న

తతంగాలకు మూగ సాక్షులయ్యారు. ఒక్క కృష్ణుని కళ్ళనుండే తప్పించుకోలేకపోయాడు. మళ్ళీ భారతకథను నెమరు వేయటానికి సందర్భం కాదు కనుక మూల కథ మలుపులు తిరిగిన ప్రతి ఘట్టంలోనూ ధృతరాష్ట్రుని రాజ్యకాంక్ష, తేనెను పూసుకొన్న కత్తిలా కనబడతూనే ఉంటుందనేది గుర్తు చేసుకొంటే చాలు.

సాధారణంగా ప్రతీ తండ్రి తానధిరోహించలేకపోయిన శిఖరాలను తన సంతానం అధిగమించాలని ఆశిస్తాడు. తాను తీర్చుకోలేకపోయిన తన కోరికలను తన బిడ్డ తీర్చుకోవాలని ఆశపడతాడు. తప్పు లేదు. కాని, సామాన్యవలే సామ్రాజ్యాన్ని ఏలే చక్రవర్తి అంటే?! తాను వేరు తన కొడుకు వేరు. అంతరం ఓ తరం. నాటికి-నేటికి పరిస్థితులు, వనరులు, అవకాశాలు, కాలం అన్నీ వేరు వేరని గుర్తించలేకపోతే? ఫలితం పతనమే!

అంధత్వం అడ్డురాగా ఆపద్ధర్మరాజుగానే తప్ప, అధికారరాజుగాలేని ధృతరాష్ట్రుడు పుత్రవ్యామోహంతో దుర్యోధనుణ్ణి రారాజుని చేయాలని పరోక్షంగా శక్తియుక్తులన్నీ ఒడ్డితే అది అతని అపరిపక్వతే అవుతుంది. అధర్మమే అవుతుంది. తన తరువాతి తరంలో కురుకుల జ్యేష్టుడు ధర్మరాజుండగా దుర్యోధనుణ్ణి అధినేతను చేయాలనుకోవటం అధర్మమేకాదు, దుర్బుద్ధి కూడ.

మన ప్రాచీన గ్రంధాలన్నీ ఎలా ఉండాలో చెబుతూ, ఎలా ఉండకూడదో సూచిస్తాయి. కనుక కార్యవాది అయిన ప్రతివాడు కార్యశూరుడు కావాలంటే ముందుగా మర్చిపోవలిసింది ‘మామకాః‘ అనే పదాన్ని అన్నమాట. లౌకికజీవనంలో ఒకమేరకు ‘మమకారం‘ అవసరమే కావచ్చు. అయితే మమకారం యొక్క ప్రయోజనం పరిమితం కాకూడదు. సీమితం కాని విస్తృత పరిధిగల ‘మమైకత‘తోనే మహానుభావులయ్యారంతా. ‘మమ‘ యొక్క పరిధినెరిగి ప్రవర్తిస్తుండాలి. అర్థాన్ని సంకుచితపరచక విస్తృతంగా ఆలోచించి ప్రవర్తించాలి.

ధృతరాష్ట్రుడు మమకారాన్ని సంకుచితపరిచాడనటానికి నిదర్శనం "మామకాః" పక్కనే వున్న ‘పాండవాః‘ పదం. అలా కాకపోయుంటే కౌరవులను పాండవులను కలిపి ‘మావాళ్ళు‘ అని ఉండేవాడు బహుశా.

‘మన‘ అనుకోవటం మంచి పద్ధతి. ముఖ్యంగా పరిపాలనారంగంలోని వారు.

ప్రపంచవ్యాపార ఉద్యోగరంగాల్లో ప్రస్తుతం పరిపాలిస్తున్న పదం ‘పరిపాలన‘ (ఎడ్మినిస్ట్రేషన్). అందులోని మెళకువలకు, సాధక బాధకాలకు, సమస్యలకు, పరిష్కారాలకు మూలాలు భారతీయ సాహిత్యంలో అన్వేషించటం ఈ ప్రయత్నం. దానికి ప్రస్తుత ఉపకరణం శ్రీ మద్భగవద్గీత.


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com

# మెఱుపులు: జితక్రోధాయ నమః

- వేమూరి వేంకటరామనాథం

ఇంతకుముందు నా మెఱుపులు వ్యాసాలు కొన్నిటిలో "మాయా. ధారాయ నమః" "జ్ఞానపంజరాయ నమః" "సంసారసాగర సముత్తరణైక సేతో" వంటి పరమాత్మసంబంధమైన విషయాలు చర్చించబడినాయి. అలాంటిదే మఱొక "నామం" గూర్చిన వ్యాసమిది. "జితక్రోధాయ నమః" అనునది సత్యనారాయణ వ్రతంలోని సహస్రనామ సంకీర్తనలో వస్తుంది. అంతేకాదు, ఇది శ్రీ రామాష్టోత్తర శతనామావళిలో కూడ ఉన్నది. మొదటిది సత్యనారాయణస్వామి యొక్క ఘనతను వర్ణించేది అయితే, రెండవది అదే తీరున శ్రీరాముని గొప్పతనం సూచించేది. రెంటిలోని ఒకే అర్థం ఏమంటే భగవంతుడు క్రోధం జయించినవాడని, లేక జయింప బడిన క్రోధం గలవాడు అని. ఈ వ్యాఖ్యలోని రెండు భాగాలే మంటే: ఆయనకు కోపం అన్నది రాకపోదు, లేకపోదు, కాని అది అదుపులో పెట్టగలడని, అదుపులో నిలుపునని విశేషార్థం. క్రోధం అన్నది కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యములనే అరిషడ్వర్గములో ఒకటి. ఈ ఆరు మనోవిశేషాలు సాధారణంగా అందఱకు అనుభవ సిద్ధమైన పరిస్థితులే. కాని అవి అణచుకొనటంలో మానవుని ప్రజ్ఞ ఉన్నది. ఈ ప్రజ్ఞ భగవంతునిలో నిశ్చయంగా కలదని మన ఊహ. ఈ వివిధ మనస్థితులను కళ్ళెం వేసిన గుఱ్ఱాలలాగా అదుపులో పెట్టగల్గటం అతి విశిష్టమైన, కష్టమైన, పరిశ్రమ. ఇది విజయ వంతంగా చేయగల వ్యక్తి ఒకరే ఉన్నారని మన నిర్ద్వంద విశ్వాసం. ఆవ్యక్తి భగవంతుడే. ఆయనను వేంకటేశ్వరస్వామి అని పిలిచినా, విష్ణువని పరిగణించినా, సత్యనారాయణ అని పూజించినా, శ్రీరాముడని పొగడినా, పరమశివుడని తలచినా, ఆదివ్యపురుషులలోని నిరుపమ ఘనత ఒకటే మహత్తరగుణం. ఎన్నో నామాలతో పూజింపబడే వివిధ దైవస్వరూపాలు నిక్కంగా ఒకే మానవాతీత శక్తికి మన యిచ్చుకొలది పేర్లు కల్పించిన బొమ్మలని మనం జ్ఞానవంతంగా విశ్వసించిన నాడు, ఈ వివిధ విగ్రహనామా లన్నింటిలోను ఉన్న మూల తాత్పర్యం ఒకటే యని అర్థం చేసికొంటాం.

సత్యనారాయణ పూజలోను, శ్రీరామ పూజాక్రమంలోను వచ్చిన యీ "జితక్రోధాయ" అన్న పదంలో గల ఊహా విశేషంలోని కొన్ని మెఱుపులు ఇక్కడ వివరిస్తాను.

క్రోధం మానవజీవితక్రమంలో ఒక సాధారణ అవస్థయేకాక, చాల పట్ల ఒక అవసరపరిస్థితి కూడ. చెడ్డను అణగద్రొక్క వలెనన్న నిర్ణయం నిశ్చయంగా నిలిచేందుకు సాధారణంగా దానికి తగినట్లు క్రోధం అన్న పోటీ బద్ధ ఉండాలి. పరమాత్మ పలికినట్లు భగవద్గీతలో చెప్పబడిన శ్లోకపాదాలు చూడండి.

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే"

అని భగవంతుని నోట పలికించబడిన అతి ప్రఖ్యాత పంక్తులివి. దుష్టులను సంహరించటం అవసరంగదా; ఆ కార్యానికి వలసిన క్రోధ చిత్తం భగవంతునిలో రేగనిదే ఆ సంహారకార్యం పూర్తి కాదు. అయితే కేవలం క్రోధంతో పని సఫలం కారు; అది కేవలం నిప్పు చేసే అగ్గిపుడక వంటిది. నిజమైన కర్తవ్యం ఆఅగ్గి సెగ యొక్క గాంభీర్యం మీద ఆధారపడి యుంటుంది. దౌష్ట్యాన్ని అణచేకార్యం శక్తిమీద, పట్టుదల మీద ఆధారపడి యుంటుంది. ఇవి ఉన్నత స్థాయిలో నిల్పటానికి ఒక ప్రధాన సోపానం క్రోధం. కాని దాని ఉపయోగం, శక్తి కారణంగా, నెరవేరినప్పుడు ఆక్రోధానికి పనిలేదు. అదొక సత్కార్య ప్రేరకమైన మనస్థితి, అంతే; అది అణచుకొనగల శక్తి భగవంతునికి నిశ్చయంగా కలదని మన ఊహ; తార్కికంగా కూడ ఇది సరసమైన భావం.

మానవాతీతుడైన భగవంతునికి గల "జిత క్రోధత్వం" మానవులకు సామాన్యంగా అధీనమైన మహద్గుణం కాదనటానికి ఒక చిన్న ఉదాహరణ ఇక్కడ ప్రవేశపెడతాను. వెనుకటి రోజులలో మన పల్లెటూరి నాటకాల సందర్భంలోది యిది. దృశ్యం: హిరణ్యా కశిపుని పైన క్రోధం కలిగి, నరసింహావతారం ఎత్తిస్తంభంనుండి బైటపడి, తటాలున ఆ రాక్షసుని సంహరించి వాని కుమారుడు ప్రహ్లాదునికి ఆహ్లాదం కలిగించి, తన జితక్రోధ మహత్త్వం అందఱకు విదితం చేసి, భవంతుడు తన దారిన తాను పోవటం. ఇక ఆనాటకం ప్రదర్శించే సందర్భంలో నరసింహుని వేషం ధరించే వాని కోపోద్రేక స్థితిని గూర్చి వినండి. వెనుకటి వీధినాటకాలలో ఈ వ్యక్తికి ఆనాడు మధ్యాహ్నం నుండి ప్రత్యేక వాతావరణం కలిగించే వారు, అతడు ఉగ్రనృసింహుని వలె నటించగల్గటం కోసం వానికి క్రోధం ఎంత బ్రహ్మాండంగా రెచ్చగొట్టబడేదంటే, నటనలోనే వాస్తవిక - అత్యుగ్రత అనుభవించి ఎదుటివారికి అపాయం కలిగించ గలడేమో నన్న భయం పుట్టేది.

అందువలన వాని వీపుకు గట్టి త్రాళ్ళు తగిలించి అవి బలిష్ఠులైన మనుష్యులేయిద్దరో పట్టుకుని ఆ ఉన్మత్త - ఉగ్రునితో పాటే నడుస్తూ, వాని క్రోధం భీభత్స స్వరూపం దాల్చి హిరణ్యకశిపుని వేషం దాల్చిన



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

వ్యక్తికి ఘోరమైన అపాయం కల్గని విధంగా వాని నటనను అదుపులో పెట్టేవారు. ఈ విధంగా అతని క్రోధం వారు జయింప జూసేవారు.

మఱొక ప్రసిద్ధ విశేషం మహాభారతంలోని యుద్ధపర్వం నుండి తీసికొందాం. ఇది ఈ వ్యాస శీర్షికకు సరిగా అతికేదని నాకు తోస్తోంది. శ్రీకృష్ణుడు అర్జునునికి రథ సారథిగా ఉండి, "ఆలము సేతును" "ఆయుధము పట్టను" అని ప్రతిజ్ఞ చేసి యుద్ధరంగంలోకి దిగాడు. అయితే భీష్ముని ముందు అర్జునుడు తేలిపోతున్నాడు, తన రథి, తన అత్యంత ప్రియుడైన బావమరది. అది గమనించిన కొలది తనకు పట్టరాని క్రోధం, ఆపుకొనలేని క్రోధం రేగింది. వెంటనే "దుర్దాంత చచద్భుజానంగ స్ఫూర్జితచక్రవిక్రమ కళాసంకీడనో న్మాదియై", "భీష్మకుంభీంద్రుపై, సింహోల్లాస విభాసియైన కవియునుత్సేకంబు నాటోపమున్ రంహస్ఫూర్తియు దీప్తమూర్తియును సంరంభంబు జూడన్, జగత్సంహారోన్ముఖుడైన రుద్రుగతి రౌద్ర ప్రక్రియం బొల్చినన్" - ఇవి తిక్కనగారి మాటలే - అర్జునుడు -కేవలం మానవ మాత్రుడు -భగవంతుని అవతారం అయిన కృష్ణుని వారించి, వాని "కోపమునుప సంహరింపు" మని, తన "పరాక్రమము గాసిగజక్రము చేతనంటితే" అని మొఱపెట్టుకొన వలసి వచ్చింది. అప్పుడు ఆఅవతార పురుషుడు "జితక్రోధ" ముఖంతోసద్దుకొన్నాడు.

అప్పటికి కాని అర్జునునిపై తనకున్న వాత్సల్యం కారణంగా, కౌరవులు ఓడిపోయి పాండవులు జయమంద వలెనన్న గాఢమనోరథంతో, మఱొక మారు కూడ భీష్ముని ధాటిని అర్జునుడు ఎదుర్కొనలేని గడ్డు సమయంలో కృష్ణుడు తన చేతి రథము పగ్గములు వదలి వేసి, "మునికోల యెత్తి యిల కుఱికెన్", "భీష్మునిపై కవిసె". మఱు నీకిది తగునా యని అర్జునుడే విమర్శించగా, "నీప్రతిజ్ఞను తప్పితేని జగమేమను" నని వాదించగా, కృష్ణుడు "ఊరకమఱలె"; ఆవిధంగా తన క్రోధం అణచుకొన్నాడు, అనగా తన క్రోధాన్ని జయించుకొన్నాడు. కేవలం అవతారం ఎత్తిన భగవంతుడే విపరీతక్రోధానికి లోనవటం, కాని అది అణచుకొని తన వ్యూహానికి సమన్వయం గల కార్యకలాపక్రమం ఏర్పరచటం ఇలాంటి సంఘటనలు మనకు తెలియజేస్తాయి. జితక్రోధాయ నమః. (పై "....." -కొటేషన్లు - మహాభారతం లోని తిక్కన రచన నుండి తీసికొన్నవి.)

ఈ వ్యాసం మొదటలో పేర్కొన్న అరిషడ్వర్గం గుఱించి ఒక ప్రత్యేకాంశం గమనించుదాం. వాటిలో క్రోధం ఒకటి అయినా, మిగత వాటికన్న దీనికి కొంత ప్రత్యేకత ఉన్నట్లుతోస్తుంది. ఆ ఆరింటిలో ప్రతిది తనకే కాక ఎదుటివారికి - లేక ఇతరులకు - ఏ కొలదిగానో బాధ కలిగించగలదు. కాని, క్రోధమన్నది మిగత వాటిని మించిన పడిలో ఇతరుల పైన ప్రభావం చూపిస్తుంది. క్రోధానికి కారణం కల్పించిన - లేక కల్పించినట్లు తాను తలపోసిన - వ్యక్తి పైన ఏదో విధమైన చర్య తీసుకున వలెనన్న గుబులు కలుగుతుంది. ఇది రెచ్చిన కొలది యింకా ఉద్ధతి నందుతుంది. ఇతరులకు ఇబ్బంది, కష్టం కలిగించే అవాంఛనీయమైన ప్రభావం క్రోధానికి ఉంది. అందువలన క్రోధం అణచుకొన గల్గటం ఇతరుల యెడ తనకుగల సవ్యభావం దగ్ధమై పోకుండా ఉంచుకో గల ప్రవర్తన విధానంగా పరిగణించాలి.

ఈవ్యాసం ముగింపులో ఒక చిత్రమైన ఆలోచనను క్లుప్తంగా ప్రవేశపెడతాను. భగవంతుడు మనలాగానే రకరకాల గుణాలు, మనోభావాలు, కలవాడని, అయినా కోపం వంటి వాటిని జయించ గలడని, మనం యెంచి ఆయనను "జితక్రోధ" శబ్దంతో ఒక సంబోధన చేస్తున్నాము. అసలు భగవంతుడన్న భావం కేవలం భావమని, కాళ్ళుచేతులు, మొగము, చిత్రవిచిత్రరూపరేఖలు గలవాడు ఏ పాల సముద్రం లోనో, కైలాస పర్వతం మీదనో భార్యా బిడ్డలతో నివసిస్తు ఉండడని మనం మనస్ఫూర్తిగా విశ్వసించ గల్గిన నాడు, ఈ"జితక్రోధ" సంబోధన వంటిది అర్థరహితము, అనవసరము అవుతుంది. అయితే అన్ని సద్గుణాలు చేరిన భావంగా దైవాన్ని తలచి నపుడు ఈ "జితక్రోధ" విశేషణం కూడ అర్థవంత మవుతుంది. దాని నిశ్చయమైన సూచన ఏమంటే, అత్యుత్తమత్వానికి లేక అనితర - ఔన్నత్యానికి ఉండవలసిన విశేషణాలలో ఒకటి క్రోధం జయించ గల్గటం ధ్యేయం ఇది కాని, ఈచాకచక్యంగల భౌతిక శరీరం దేవుడనే పేరుతో ఎక్కడో ఉన్నాడన్నది ముఖ్యవిషయం కాదు. ఆయన ఎక్కడ ఉన్నాడన్నది అనవసరం, అలాంటి పరమ - ఆదర్శానికి ఉండవలసిన అనవసరం, అలాంటి పరమ ఆదర్శానికి ఉండవలసిన మహద్గుణాలలో జితక్రోధం ఒకటి ముఖ్యమైనది.

వ్యాస సమాపన లో "జితక్రోధ" శబ్దంలోని సొగసు, ప్రాముఖ్యం సూచిస్తాను. క్రోధం అన్నది సహజమైన మనోవైచిత్ర్యమే. అది అసలు కలగక పోవటం చాల అరుదైన విషయం. అది కలిగి ఒక సత్కార్యానికి గాని, ఒక దుష్కార్య ప్రతిఘటనకు గాని మానవుడు ఉత్సహించటం, చెలరేగటం సహజమే. కాని దానిని అణచుకొనగల నైపుణ్యం వాంఛనీయమైన శక్తిగా మనం పరిగణించాలి. దాని అక్కఱ తీరిన వెంటనే అది సద్దుకొనునట్లు చేయగల మనశ్శక్తి అభివంద నీయం. "జితక్రోధ" - అభివందనతో భగవంతుని గూర్చి మనం తలపోయటంలోని అంతరార్థం ఇది.

ఈ వ్యాసాంతంలో క్రోధం గూర్చి, దాని అనర్థాల వరుసను గూర్చి భగవద్గీతలో చెప్పబడిన అతివిశిష్ట శ్లోకం పొందు పరుస్తాను:

"క్రోధాద్భవతి సమ్మోహః
సమ్మోహాత్ స్మృతివిభ్రమః
స్మృతిభ్రంశాద్ బుద్ధినాశో
బుద్ధినాశాత్ ప్రణశ్యతి"





# *Tulip Travel*

**Ph. (973) 457-5450; fax: 908-879-8620; tuliptravel@gmail.com, www.tulipfly.com**

**Please call us and enjoy hassle free holidays to exciting destinations.**

**Crusie Packages, International and Domestic packages**

**to Caribbean, Mexico, Hawaii, Europe, Canada, Australia, New Zealand, China, and USA.**

**Airline, Hotel and Car reservations at all the destinations.**

**Call**

**Anita**

**Please make use of our professional services the next time you are making vacation/travel plans.**

**5 Heath Dr, Chester NJ 07930**



[redacted]

**NJ / NY Properties**

Residential and Commercial

For our Latest Rates Visit:

**www.columbiamtg.com**

**Contact: Anil Agrawal**

Most trusted name in business for 14 years!!

No Surprises at Closing. Guaranteed!!

**(609) 799-5639**

E-mail: loan@columbiamtg.com

5 Brians Way, Princeton Junction, NJ 08550



Licensed Mortgage Banker, NJ Dept. Of Banking & Insurance. Registered Mortgage Broker, NY Dept. of Banking.

# కులదీపకుడు

-- నిడదవోలు మాలతి

శ్రీలక్ష్మికి ఆరుగురు ఆడపిల్లల తరవాత పుట్టాడు కొడుకు. పురందరశర్మగారు పొంగిపోయారు వంశోధ్ధారకుడు, పున్నామనరకమునుండి రక్షించువాడు పుట్టేడని. తల్లి మనసు కుదటపడింది పురిటినొప్పులింతటితో సరి అని! కామితార్థములు తీర్చు తనయుడని పేరు పెట్టుకున్నారు కామేశ్వరరావని. ఆరుగురు అక్కలూ మురిసిపోయారు ఒక్కగానొక్క తమ్ముడని.

వాడు ఆడింది ఆటా, పాడింది పాటా. కాలుమీద కాలేసుకుని, దర్జాలొలకబోస్తూ, చదువులు ముగించేసుకుని ఇంజినీరయేడు. విజయవాడలో ఓపెద్దకంపెనీలో జూనియర్‌గా చేరేడు. ఆకంపెనీవారే "మెరికలాటి కుర్రాడు. అమెరికాలో చెలగవలసినవాడు" అని గుర్తించి, అతడిని అమెరికా పంపారు ట్రైనింగుకి. ఏడాదిపాటు అక్కడుండి వాళ్ల ఆనుపానులు గ్రహించేడు. వాళ్లమెలుకువలు పట్టుబడ్డాయి. "Work smart, not work hard". అంటే వొళ్లొంచి పనిచెయ్యడం కాదు, అలా వొళ్లొంచి పని చేసేవాళ్లని గుర్తించి, చేరదీసి, కూడగట్టుకుని వాళ్లచేత పనులు చేయించుకోడమని అర్థమయిపోయిందతనికి.

చదువయింది. పెళ్లి కావాలి. సంబంధాలొస్తున్నాయి. ప్రతిసంబంధానికీ ఏదో ఓ అభ్యంతరం.

పెద్దక్క కూతురు -- పొడగెక్కువ.

చిన్నక్క ఆడబడుచు -- కుండమార్పులు, అచ్చిరావు.

మూడోఅక్క మరిది క్లాసమేట్ చెల్లెలు -- లాభంలేదు. అమ్మాయికుంది కుజదోషం.

ఇరుగూ, పొరుగూ, చుట్టాలూ, పక్కాలూ తెచ్చిన పెళ్లికూతుళ్లు సైతం అంతంత మాత్రమే.

తండ్రిక్కావాలి తమ పరువుబరువు మోయగల కోడలు. తల్లికుంది తమ్ముడికూతుర్ని కోడలుగా చేసుకోవాలని. కొడుక్కి కావాలి సాంఘికంగా తనస్థాయి పెంచగల సుకుమారి.

అంతలో వచ్చాయి అంతర్రాష్ట్రీయ సంతలు, సాఫ్టువేరు సభలు చెన్నైలో. కామేశ్వరరావు హడావుడిగా బయలుదేరేడక్కడికి. ఎక్కడ ఏషను వుందో అక్కడ ప్రత్యక్షం కావలె కదా మరి. మూడురోజుల తరవాత తిరిగొచ్చాడు. ఆవెంటనే ప్రకటించాడు ఇంట్లో సకలజనులకూ.

చెన్నైలో వున్నది ఓ చిన్నది. నాకు అన్నివిధాలా అనుకూలమయినది. పిల్ల పేరు జ్ఞానమణి. హార్డ్వేర్, సాఫ్టువేరులవిజ్ఞానఖని. తండ్రికుంది పెద్దపేరు, అళహ ముత్తువర్. ఆఅమ్మాయే తనకి కాగల అర్థాంగి అన్నాడు.

తల్లీ, తండ్రీ, పెద్దక్కా, చిన్నక్కా, మూడో అక్కా కురిపించారు ప్రశ్నలు గుక్కతిప్పుకోకుండా. నాలుగో ఆవిడ అత్తారింట్లో వుంది. ఐదూ, ఆరూ ఆయింటి జనాభాలెక్కల్లోకి ఎక్కలేదింకా. వారిమాట వినిపించుకోరెవరూ. ఇరుగూ, పొరుగూ తలో మాటా సెలవిచ్చారు. మొత్తంమీద అందరూ కలిసి కొరుక్కుతినేశారు అతన్ని.

"వారికులమేమిటి?", "గోత్రమేమిటి?", "తల్లిదండ్రులెవరు?", "వారాడు బాస ఏమిటి?", "వారికున్న తాహతేమిటి?"

"అబ్బబ్బబ్బ, సైలెన్స్, సైలెన్స్" అరిచాడు కామేశ్వరరావు. ఆపైన ఇచ్చేడు సమాధానం.

"కులమింటికోతినైనా తెచ్చుకోమని కదా అమ్మ సలహా. నేను ఎంచుకున్న ఆఅరవపిల్ల అందమున కోతిపిల్ల. వారికులమున మేలుబంతి. అమ్మా, నీకోరిక సగం తీరింది. మీరేమిటి చూస్తారు కులంపేరున? కులాలు వృత్తులనుబట్టి ఏర్పడ్డాయనికదా మీవాదం. మాకు ఇంజినీరింగే తల్లివేరు. సాఫ్టువేరువారం."

"ఆచారాలేమిటి? అలవాట్లేమిటి? ఈనాడందరూ అనుసరిస్తున్నవే. ఘనవిజయాలు సాధించేవి, మెట్టుమీద మెట్టు పేర్చుకుంటూ పైపైకి ఈడ్చుకుపోయేవి."

"వారి తాహతు?"

"దేశదేశాల పరుచుకున్న బంధుమిత్రపరివారం."

"తిండీ తిప్పలో?"

"బేరీజు వేసి మరీ చూసుకున్నాం ఇద్దరం పీచా, నూడుల్స్, గోబీ మంచూరియా."

"అందమైన పిల్లేనా?"

"నాకళ్లకి రంభ".

"గుణమా?- ధనధృవం. మరి వినయం సమయానుకూలం."

"అభిజాత్యమా? - తెల్లవారి హయాంలో ముత్తాత ఐసీయస్సాఫీసరు. తాత హైకోర్టు జడ్జి. తండ్రి అళహముత్తువర్ కంట్రాక్టరు. సుఖంగా రిటైరయి, ప్రస్తుతం వూటీలో విశ్రాంతి తీసుకుంటున్నారు. వారి ఏకైక సంతానం జ్ఞానమణి చక్కగా చదువుకుని సాఫ్టువేరు ఇంజినీరయి సొంతకంపెనీ నడుపుకుంటోంది."

"మరి నన్ను సుఖపెట్టునా, లేదా అంటే ఓ, యా, యా, తప్పక సుఖ పెట్టును. నా కంపెనీలో సాయపడును. నేనింక దర్జాగా కాలు మీద కాలేసుకు కాలం గడపొచ్చు. ఎప్పట్లాగే, సాటివారితో జల్సాలేస్తూ తిరగొచ్చు."

తల్లికీ తండ్రికీ మాట తోచలేదు. మనసొప్పలేదు కొడుకుమాట మన్నించడానికి. "మనకులం కాదు, మనగోత్రం కాదు, నువ్వీ పెళ్లి చేసుకుంటే మళ్లీ ఈగడప తొక్కడానికి వీల్లేదు" అని నిక్కచ్చిగా చెప్పేశారు కులదీపకుడికి.

కామేశ్వర్రావు గుమ్మం దిగుతుంటే, "స్వార్థం" అన్నతండ్రి మాట వినిపించింది. వెనుదిరిగి చూస్తే తల్లి కళ్లొత్తుకుంటోంది చీరచెరగుతో. కాముడిగుండె కలుక్కుమంది. చేతిలో పెట్టె మెట్లమీద పెట్టి లోపలికొచ్చాడు.

తల్లిపక్కన కూర్చుని మరోసారి ఆవిడకి నచ్చచెప్పడానికి ప్రయత్నించేడు సౌమ్యంగా, "చూడమ్మా, చిన్నప్పట్నుంచీ నీమాటే

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* — *Well Visits* — *Immunizations* — *Sick Visits*
*School Physicals* — *Sports Physicals* — *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

వింటున్నాను కద. నువ్వు చెప్పినట్టు నడుచుకుంటున్నాను కద. ఈనాడు దేశంనిండా కంప్యూటరు ఇంజినీర్లే. వీరి లక్షణాలేమిటో, ధర్మాలేమిటో ఏవేదాలూ వివరించలేదు. బస్తీలో హోటల్లో భోంచేస్తాం, అక్కడ సద్బ్రాహ్మణులు మడికట్టుకు వంట చెయ్యడంలేదు కదా. ఆపద్ధర్మం అంటావు. అమ్మా, ఈనాడు మనం వున్నది అయోమయ స్థితిలో. సమస్తం, సందిగ్ధం, అస్తవ్యస్తం, గందరగోళం. ఈనాడు ప్రజలకి ఒక్కటే నీతి, ఆత్మప్రదక్షణం. నావున్నతికి నేను పాటుపడాలి. నన్ను మీరు కులవృత్తిలోకి దింపకుండా, మరేదో సాధించాలనే కదా ఇంజినీరింగులో పెట్టింది. మరి నేను ఆఫీల్డులో పైకి రావాలంటే తదనుగుణంగానే అడుగు వేయాలి. పాతరాతియుగం, కొత్తరాతియుగం, క్షీణయుగం, లాగే, ఈయుగానికి కూడా, పేరు పెట్టొచ్చు గజిబిజియుగం అని. ముందు ముందు రాబోయే స్వర్ణయుగం లక్షణాలేమిటో ఇప్పుడు చెప్పలేం కాని అంతవరకూ దారినిండా ముళ్లూ, రాళ్లూ. ఆ భవిష్యత్తేమిటో సుస్థిరంగా, బలంగా వేళ్లూనేవరకూ ప్రశ్నలే కాని సమాధానాలు లేవు. అంచేత అమ్మా నువ్వడిగే చాలా ప్రశ్నలకి నాదగ్గర సమాధానాలు లేవు. దయచేసి నన్ను మాత్రం ఆపకు. నాదారి నన్ను వెతుక్కోనియ్"

"వితండవాదం" అంది తల్లి విసుక్కుంటూ. కొడుకు మాటల్లో కనిపిస్తోంది కొంత న్యాయం. మనసులో ఏమూలో చిన్నప్పట్నుంచీ నెలకొన్న నమ్మకాలు ముల్లై గుచ్చుకుంటున్నాయి. ఆమెకి స్పష్టంగా అర్థం అయింది ఒక్కటే "ఇది అయోమయ స్థితి, ఈయుగంపేరు గందరగోళం" అన్నది. దీర్ఘంగా నిట్టూర్చి దేవుడిగదివేపు నడిచింది.

తండ్రి తనకి కొడుకే లేడు, పొమ్మన్నాడు. శ్రీలక్ష్మి కళ్లొత్తుకుంది చీరెచెరగుతో. కొడుకు నడిచాడు విశాలప్రపంచంలోకి.

పెళ్లయిపోయింది అట్టహాసంగా అవదానుల కామేశ్వరరావుకీ, అళహముత్తువర్ జ్ఞానమణికీ చెన్నైలో ఏయమ్‌గారి బంధుమిత్రుల సమక్షంలో. అతడిమకాం మారింది చెన్నైకి.

ఆరు నెలలు గడిచాయి. రాకపోకల్లేవు కాని ఆయింటిమీద కాకి, ఈయింటిమీద కాకి ఆయింటిమీదా వాల్తూనే వున్నాయి. సమాచారాలు అందుతూనే వున్నాయి - డాట్‌కామ్రూవ్ కంపెనీ జ్ఞానమణి అజ్మాయిషీలో అమెరికాఅధ్యక్షుడిరాజనీతిలా దిగంతాల వ్యాపించిపోతోందిట. స్కూటరు కొన్నాట్ట. కారు కొన్నాట్ట. కొత్త మేడ కట్టేట్ట చెన్నైలో. వూటీలో వుందిట మరో విశ్రాంతిగృహం. అంతేకాక ఆర్నెల్లకోమారు వెడతాట్ట అమెరికా. శర్మగారూ, శ్రీలక్ష్మి ఎవరిమనసులో వారు విడివిడిగా మురిసిపోయారు కుమారుని ప్రయోజకత్వానికి. ఆమాట ప్రకాశంగా పలకడానికి మాత్రం రవంత బింకం, మరింత జంకు.

ఓరోజు రాత్రి పడుకోబోతుంటే పురందరశర్మగారి చెయ్యి కాస్త చిమచిమలాడు తున్నట్టునిపించింది. మర్నాడు వుదయం లేవబోతుంటే కళ్లు తిరిగినట్టయింది. కాఫీకప్పుతో ఎదురైన భార్యవేపు అయోమయంగా చూశారు. శ్రీలక్ష్మి బెదిరిపోతూ, డాక్టరుగారికి కబురెట్టింది అర్జంటుగా. త్వరలోనే తెలివిడి అయింది, ఆలక్షణాలు తిమురుగాదు, పైత్యం చేయడం కాదు. నరం పట్టేయడం కాదు. పరీక్షలు చేసి పక్షవాతం లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు డాక్టరుగారు.

రెండుగుండెలు గుభేలు మన్నాయి. నాలుగోపడిలో పడ్డ తమని ఆదుకునేనాథుడెవరు? వున్న ఒక్కకొడుకూ అత్తారింట్లో మకాం పెట్టాడు. కూతుళ్లు ఎవరి బతుకులు వారు బతుకుతున్నారు. తమని ఆదుకోగల స్తోమతు గలవారు కారు.

పక్కింటి రామనాథం, ఎదురింటి సోమలింగం, చిన్నప్పటి చెలికాడు సుందరకావు, ఒక్కొక్కొరే వచ్చి, చూసి, పరామర్శించి, కొడుక్కి కబురు పెడితే బాగుంటుందని సలహా యిచ్చి పోయారు. ఆపైన ఎవరో నెమ్మదిగా ఆమాట కామేశం చెవినేశారు. అతను ఆదరా బాదరా వచ్చాడు సంగతేమిటో స్వయంగా కనుక్కోడానికి.

డాక్టరుతో మంతనాలు జరిపేడు. చివరికి చెప్పేడు తల్లితో. "నువ్వొక్కదానివీ ఇక్కడ చూసుకోలేవు. చెన్నైలో మంచి డాక్టరున్నాడు. పరపతిగల మామగారున్నారు. సేవలు చెయ్యడానికి దాసీజనం వున్నారు. వాళ్లమీద అజమాయిషీ చేయడానికి కోడలుంది. పద, పోదాం,"

అయిష్టంగానే తల్లి మూటా, ముల్లె సర్దుకు ప్రయాణమయింది. ఎంత కాదనుకున్నా కడుపుతీపి, బతుకు భయం. జరిగినన్నాళ్లే కులాలూ, గోత్రాలూను అన్నారు పొరుగింటి రామనాథం తదితరులు.

గుమ్మంలో ఎదురైన కోడల్ని చూడగానే, "ఈపిల్లలో ఏంచూశాడు కొడుకు" అనిపించింది శ్రీలక్ష్మికి మనసులో ఏమూలో. జాగ్రత్తగా ఆఅమ్మాయిని తగలకుండా ఓరవొంపుగా వొత్తిగిలి లోపలికి నడిచింది.

కోడలు మాత్రం అత్తగారినీ, మామగారినీ మనస్ఫూర్తిగానే ఆహ్వానించింది. ఏమాత్రం జాప్యం చెయ్యకుండా ఆస్పత్రిలో స్పెషల్ గది ఏర్పాటు చేయించింది, ఆసాయంత్రమే ఆయన్ని చేర్పించేరు. కామేశ్వరరావు డాక్టరుతో చెప్పాడు తను అర్జంటుగా అమెరికా వెళ్తున్నానని, తిరిగి వచ్చేవరకూ తన తండ్రిని అతిజాగ్రత్తగా చూసుకోవాలని. ఆరోజంతా ఆస్పత్రిలోనే వుండి సాయంత్రం శ్రీలక్ష్మి ఇంటికి వచ్చింది. వస్తూనే వంటగదిలో ప్రవేశించింది. "వంటమనిషి ఎందుకూ, నేను చేస్తాలే" అంటూ.

బల్లమీద కంచాలూ, గ్లాసులూ అమర్చింది మణి. అత్తగారు పెట్టుకున్నతరవాత మణి తను వడ్డించుకుంది.

"కరీ కొంజం," అంటూ మణి అత్తగారి కంచంలో కూర మారు వడ్డించబోయింది.

శ్రీలక్ష్మి గాభరాగా "వద్దు, వద్దు" అంటూ చెయ్యి అడ్డు పెట్టింది.

మణి తెల్లబోయింది. అత్తగారు, అన్నం పెట్టుకున్నారు. అన్నం పరబ్రహ్మస్వరూపం. పెరుక్కి కూడా అంక్షల్లేవు. కూరా, పులుసూ, కోడలు వడ్డించుకున్న తరవాత అత్తగారు మళ్లీ ఆగిన్నె ముట్టుకోలేదు.

"సాంబార్ వేస్తునా?"

## Aravind Doshi, M.D.
(Gujarati & Hindi)

## Aparna Chandrasekaran, M.D.
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

"తరవాత వేసుకుంటాను", "రాత్రికి తింటాలే", "ఇంతకారం నేను తినలేను." నిజానికి తెలుగుకారాలతో పోలిస్తే అది కారమే కాదు. అదో ఓవంక, అంతే.

మణి మాటాడకుండా భోజనం ముగించింది. మర్నాటినుండీ "అప్పరం, అప్పరం," (తరవాత) అంటూ అత్తగారి సరసన కూచోకుండా జరుపుకొస్తోంది. అదేరోజు వుదయం అత్తగారు స్నానం చేసిన తరవాత కట్టుకున్న చీర తడిపి ఆరేసుకున్నారు. ఆ సాయంత్రం మణి ఆరినచీర తీసి, మడత పెట్టి ఆవిడకందివ్వబోయింది. ఆవిడ అందుకోకుండా, పక్కనున్న బల్ల చూపించారు. మర్నాడు ఆవిడ మళ్లీ స్నానం చేసేవేళ వరకూ ఆచీర అక్కడే వుంది. ఆవిడ ఆచీర మళ్లీ తడిపి ఆరేసుకుంది. ఆతరవాత మణి మళ్లీ ఎప్పుడూ అత్తగారి బట్టలు ముట్టుకోలేదు.

ఆరాత్రి మణికి ఎంత ఆలోచించినా అర్థం కాలేదు. ఏమిటి ఈఅత్తగారి తంతు? ఏది పనికొస్తుందో ఏది పనికిరాదో ఎలా తెలుస్తుంది? ఈఆచారాలకి భాష్యాలు ఎవరు చెబుతారు?

రెండువారాలయేసరికి పరిస్థితులు ఓ కొలిక్కి వచ్చేయి. అమెరికానించి కొడుకు తిరిగొచ్చేశాడు. ఈసారి ప్రయాణం జయప్రదంగా ముగిసిందని మురిసిపోతూ. యూరప్‌లో బ్రాంచి పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నాడు.

పురందరశర్మగారిని ఆస్పత్రినించి విడుదల చేశారు. ఇంట్లో ఫిజికల్ థెరపీకి సిద్ధంచేశారు కొడుకూ, కోడలూ.

ఆసాయంత్రం అత్తగారు పక్కవీధిలో వున్న రామాలయానికి వెళ్లారు. ఆకాశం దట్టంగా మబ్బులేసి వుంది. గాలి రాను రాను వుధృతం అవుతోంది. వరండాలో కూర్చుని పుస్తకం చదువుకుంటున్న మణి కళ్లెత్తి చూసింది. అత్తగారు ఆరేసుకున్న చీరె ఎగిరి కంచెమీద పడింది. మణి కళ్లు విచ్చుకున్నాయి. ఆచీరె ప్రత్యేకత ఏమిటో తెలీదు గాని, వచ్చినదగ్గిర్నుంచి చూస్తోంది, ఆవిడ దాన్ని చాలా జాగ్రత్తగా పరిరక్షించికుంటున్నట్టే కనిపిస్తోంది. ఇప్పుడు తను అది అలా వదిలేస్తే, గాలికి ఆకంచెమీద ముళ్లకి తగులుకుని చిరిగిపోవడం తథ్యం. ఆలోచిస్తూ కూచోడానికి టైంలేదు.

గబగబా లేచి వెళ్లి, ముళ్లమీంచి ఒడుపుగా తప్పించి, లోపలికి తెచ్చి, మడత పెట్టి కుర్చీమీద పెట్టింది. పక్కింటావిడ వచ్చి తీసి పెట్టారని చెప్పడమా, చిరిగిపోతుందని నేనే తీసాను, కావలిస్తే మళ్లీ తడిపి ఆరేసుకోండి అని చెప్పడమా అని ఆలోచిస్తూ వెనుదిరిగింది. గేటు దగ్గర అత్తగారు లోపలికి వస్తూ కనిపించారు. ఆయాసపడుతూ వాలు కుర్చీలో కూలబడింది. ఆతరవాత కోడలువేపు చూసి, "అబ్బబ్బ, ఏం జనం, ఏంజనం గుళ్లో. నిల్చుని నిల్చుని ప్రాణం సాలుకొచ్చింది. నోరెండిపోయింది. కొంచెం మంచినీళ్లు తెచ్చిపెట్టు," అంది.

మణి తెల్లబోయి చూసింది అత్తగారివంక.

ఆవిడ మళ్లీ, "నల్లతణ్ణీ" అంది. ఆవిడ తెలుగూ, అరవం కూడా అర్థం చేసుకోడానికి మణికి రెండుక్షణాలు పట్టింది. లోపలికెళ్లి, గ్లాసుతో మంచినీళ్లు తెచ్చి, ఇచ్చి, తన గదిలోకి వెళ్లిపోయింది.

శ్రీలక్ష్మి మంచినీళ్లు తాగి, సేద తీరినతరవాత, లేచి, పక్కకుర్చీలో వున్న చీరె తీసుకుని తనగదిలోకి వెళ్లిపోయింది.

ఇప్పుడావిడకి కోడలు కుందనపుబొమ్మలా కనిపిస్తోంది. అడిగినవాళ్లకీ, అడగనివాళ్లకీ "మాకోడలు చిదిపి దీపం పెట్టొచ్చు" అని చెప్తూంటుంది, ఆవిడకి పూజలూ, వ్రతాలూ, నోములే నిరంతరం కాలక్షేపం. అందులో తొంభైపాళ్లు కోడలి కడుపు పండి కులదీపకుడొకడు అవతరించి తమవంశం తరింపజేయాలనేనట! ఆపక్క కుర్చీలో కూర్చుని పురందరశర్మగారు శూన్యంలోకి దిగంతాల చూస్తుంటారు.

000

ఇది పాతికేళ్లనాటి మాట. కోడలికడుపు పండి పుట్టిన కులదీపకుడు, ఐపాండ్యన్, ప్రస్తుతం అమెరికాలో వున్నాడు. తనకి అనుకూలవతి అయిన ఆఫ్రికన్-అమెరికన్ అమ్మాయిని నిన్ననే పెళ్లి చేసుకున్నానని ఫోన్ చేశాడు.

"మన కోడలంటే కనీసం మనదేశంలో పుట్టిన పిల్ల. ఆఫ్రికాలోనూ అంతరిక్షంలోనూ పుట్టినపిల్లలకి మన ఆచారాలూ, వ్యవహారాలూ ఏం తెలుస్తాయి?" అంది శ్రీలక్ష్మి భర్తతో కోడలు వినకుండా.

ఆయన భార్యవేపు చూశారు కొనకళ్ల. పక్షవాతంతో వంపులు తిరిగిన పెదవులమీద చిన్నదరహాసం విరిసింది.

అది ఆనందమో అవహేళనో అర్థం కాలేదావిడకి.

000

## వేదన

కాలం కొలిమి లో కరిగిన జీవితం
మనో దర్పణం పై అస్పష్టం గా దృశ్యాదృశ్యం గా
పాదరసమై కదలాడటం మినహా మరేముంది?
నిన్నటి ఉద్విగ్న మానసం నేడు
కేవలం జడమైన స్పృహ
కాలం కలల పవనం
మనో సంక్షుభిత కడలి పై వీస్తుంది వెఱ్రి గాలిలా
కాలం అంతం లేని అడకత్తెర
దానిలో చిక్కుకుంది పోకచెక్క జీవితం
దిగంతాలకు విస్తరించిన కాలపు ఎడారి లో
అక్కడక్కడ ఆకుపచ్చని జ్ఞాపకాలు
నా స్పృహ నా వాండ్ల పాదముద్రలకై
అనంతంగా కన్నీళ్ళతో వెతుకుతుంది
చీకటి పొరలలోకి అశక్తత మౌనంగా
విషాదం గా కాళ్ళు ముడుచుకుంటుంది.

--- పి.ఎస్.రావు

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

## DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation
**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*
**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions
**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*
**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers
**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards
**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- Affordable Quality Dental Care For Entire Family
- Special Courtesy For Patients Without Insurance
- Gentle Care for Sensitive Patients
- Personalized Care for All Ages
- Most Insurance Plans Accepted
- Senior Citizens Discount

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

## 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

# చిత్రకారుడు - చిత్రకళ - చూసేవాళ్ళు

పద్మశ్రీ. డా॥ యస్.వి. రామారావు
చిత్రకారుడు

చిత్రశిల్ప కళలు వచ్చినవి మానవుని చేతి నుండేనని చాలా మందికి తెలుసు. కళ చిత్రకారుని సృష్టా? కాదు. సృష్టించడానికి అతను దేవుడు కాదు. మలచ బద్దాయా? కాదు. దేనినైనా చూసిగదా, నమూనా ఉంచుకొని గదా మలచవలెను. అంటే ఒకదాన్ని చూసి కాపీ (నకలు) చెయ్యడం గదా! అలా చెయ్యడానికి సృజనాత్మకుడైన చిత్రకారుడు ఇష్టపడడు. కళలను అందిస్తాడా అందరికి చూసేందుకు – అనుభవించేందుకు? ఎవరో చేసిన దాన్ని తాను తీసుకొని గదా అందరికి అందించాలి. తాను స్వయంగా చేయాలి గాని, ఎవరో చేసిన దాన్ని అందరికి అందించడానికి ఇష్టపడడు.

అయితే చిత్రకళ విషయంలో ఎవరు ఎవరికి ఇస్తారు? చేసేవారు, చూసేవారు కళను ప్రేమించే వారే అయి ఉండాలి. అప్పుడే ఇచ్చిపుచ్చు కోవడం జరుగుతుంది. ఇచ్చినంత మాత్రాన పుచ్చుకోవాలని ఎక్కడ ఉంది? పుచ్చుకుంటాను అని అడిగితే ఇవ్వాలని ఎక్కడున్నది?

కాబట్టి ఇచ్చేవారు వేరు – పుచ్చుకునేవారు వేరు. ఇద్దరికి ఉన్న అనుబంధమే ప్రేమ. ప్రేమ ఎవరు ఇచ్చిపుచ్చుకునేది కాదు. ఎవరికి వారు అనుభూతిపరంగా పొందవలసిందే. అంటే ఎవరి అనుభూతి వారిదే. కళ గూడ ఎవరి అనుభూతి ప్రకారం అలా స్వీకరింపబడుతుంది – అర్థం చేసుకోబడుతుంది.

మరి ఇక్కడ ఒక క్లిష్ట సమస్య ఉన్నది. రకరకాల చిత్రకారులు వారివారి జీవిత అనుభవాలతో, పరిజ్ఞానంతో ప్రదర్శించిన కళ అందరికి నచ్చుతుంది అని అనుకునే అవకాశం లేదు. కొంత మంది చిత్రాలు చాలా మందికి నచ్చవు. కొన్ని చిత్రాలు ఎక్కువ మందికి నచ్చుతాయి. వీటిని అందరికి నచ్చాలనే దృక్పథం పెట్టుకొని వేసినవి గనుక. ఇక్కడ 'అందరు' అన్నది ప్రధానం. అందుకే చాలామంది చిత్రకారులు ఈ 'అందరి'కి నచ్చేలాగే చిత్రాలు వేస్తారు. 'అందరికి నచ్చేవే ఎందుకు వెయ్యాలి?' అని అనుకునే వాళ్ళు కొద్దిమంది ఉంటారు. వీరు తమకు నచ్చినవి మాత్రమే వేస్తారు. తమ చిత్రాలు నచ్చని 'అందరి'కి ఎందుకు చూపించాలి అని – ఎవరికో బహు కొద్దిమందికి చూపిస్తారు. చిత్రకళ మీద అవగాహన ఉన్నది అని అనుకున్న వారికి మాత్రమే చూపిస్తారు. రకరకాల చిత్రకారులు రంగుల్లా – విభిన్నులు.

చిత్రకళ విచిత్రమైనది – నచ్చుతుంది, నచ్చదు. కలవరపెడ్తుంది, కోపం తెప్పిస్తుంది. ఎదురుగా నిలబడి చిత్రాన్ని చూస్తూ 'ఏమిటి ఈ చిత్రం అయోమయంగా ఉంది. అర్థం లేని చిత్రం' అంటే చిత్రం అడుగుతుంది – "నీకు అర్థం అవ్వాలని ఎవ్వరూ వెయ్యలేదే. ఈ చిత్రాన్ని విశ్లేషించేందుకు నీకు అసలు ఎంత పరిజ్ఞానం ఉన్నది?" అని.

ఇలా చిత్రకళకు, చూసే వారికి మధ్య పెద్ద అగాధం ఉన్నది. దాన్ని పూడ్చాలంటే కళ క్రిందకైనా కొంచెం దిగిరావాలి, లేకపోతే ప్రేక్షకులు తెలియని విషయాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నం చేసి ఎదగాలి. కళ మీద ప్రేమ, సంఘం మీద గౌరవం ఉంచి చిత్రరచనలు చేస్తున్న వారిని గురించి కొంచెం వివరిస్తాను.

### చిత్రకారులు

చిత్రకారులు రంగుల మాదిరి విభిన్నులు. ఎన్నో భావాలు – ఎన్నో ప్రక్రియలు. ఎన్నో ఆశలు – ఎన్నో అపజయాలు. చిత్రకారుని జీవితం వరద నదిలో ఎదురీత లాంటిది. కష్టాల్లో మునిగి తేలుతాను బ్రతికినంత కాలం అని తెలిసి కూడా ఈ మార్గాన్నే ఎన్నుకున్నాడంటే చిత్రకారునికి జీవితం కంటే కళ ముఖ్యమని గ్రహించాలి. కష్టపడి నేర్చుకున్నా, ఎన్ని వందల చిత్రాలు వేసినా గుర్తింపు వస్తుందని ఎవరూ చెప్పలేరు. కీర్తి వస్తుందో లేదో. కత్తిమీద సాము లాంటిది చిత్ర కళ మీద ఆధారపడి జీవించడం అంటే.

ఒక రకమైన చిత్రకారులు తమ చిత్రాల్ని చూసిన వారందరు బాగా మెచ్చుకోవాలని కోరుకుంటారు. ఎవరు ఎటువంటి చిత్రాలు కొంటారో బాగా తెలుసు. పత్రికలకు, పుస్తకాలకు ఎక్కువగా చిత్రాలు వేయడం వల్ల పేరు ఎక్కువ మందికి తెలిసే అవకాశం ఉన్నది గనుక చిత్రకారునిగా ప్రఖ్యాతి వస్తుందని, ఆ త్రోవలో ప్రయాణం సాగిస్తారు. సినిమా రంగంతో ఏదో రూపేణా సంబంధం ఉంటే ఇక చెప్పనక్కర్లేదు. సినిమా మన తెలుగు వారికే కాదు, భారతీయులందరికి పెద్ద మోజు గదా! సినిమాల్లో పని చేస్తూ చిత్రకళను సాగిస్తూనే మరొక ఉన్నత స్థాయికి చేరుకుంటారు. చూసేవాళ్ళకు సులువుగా, హాయిగా చూడగానే చిత్రాలు అర్థం అవుతాయి. కళను క్లిష్టతరం చేయకుండా అందరికి అందుబాటులో ఉంచుతారు. వీరిని 'రీజినల్, ప్రాంతీయ చిత్రకారులు' అనవచ్చు. లేకపోతే 'ప్రజా చిత్రకారులు' అనిగూడ అనవచ్చును.

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

ఈ కోవకు చెందినవారే మరొక రకం చిత్రకారులున్నారు. వ్యాసాలు వ్రాసి, ప్రదర్శనలు ఏర్పాటు చేసి కళను ప్రోత్సహించే సహృదయులు. రకరకాల వృత్తులలో, వ్యాపారాలలో ధనార్జన చేసిన ఈ కరుణామయులు ప్రతి సమాజంలో ఉంటారు. వీరిలో కొంతమందికి కళల పట్ల చాలా ప్రేమ ఉంటుంది. ఆర్థికంగా స్థిరంగా ఉన్నారు గనుక 'హాబీ'గా వ్యాసాలు, కథలు, నవలలు, గేయాలు వ్రాస్తారు. కొంతమంది చిత్రాలు వేస్తారు. అది మంచిదే. కళలపై ప్రేమతో చేసే ఈ ప్రక్రియలు సృజనాత్మకమైనవే. అందర్ని ఆనందింప చేస్తాయి. శ్లాఘించవలసిన విషయం. కాని చిక్కు ఎక్కడంటే – ఈ ప్రక్రియలను సంతోషం కొరకు చేస్తున్నాం – అని మర్చిపోయి, 'హాబీ' అన్నమాట మర్చిపోయి సాహిత్యరంగంలో దినదినం, సంవత్సరాల తరబడిగా కృషి చేస్తున్న సాహితీవేత్తలతో, సంవత్సరాల తరబడి నేర్చుకున్న కళాభ్యాసంతో జీవితం గడుపుతున్న 'ప్రొఫెషనల్' చిత్రకారులతో సమాన ఉజ్జీలమని భావిస్తారు. అందరు కళాకారులతో పోల్చుకొని, అంతటి గౌరవాలు తమకు గూడా రావాలి అని, అలా జరగకపోతే నిరాశ పడిపోయి, ఇతరులు ఏవో రికమండేషన్లతో అవార్డులు తెచ్చుకుంటున్నారని, తమ చిత్రకళ గూడ అంత గొప్పదైనా తమకు అన్యాయం జరిగిందని బాధపడిపోతూ – ఏవేవో మాట్లాడతారు. ఇదే పెద్ద ఇబ్బంది వీరితో. లేకపోతే నిజానికి వీరు వజ్రం లాంటి గౌరవనీయులు. సంఘంలో వీరికి పలుకుబడి ఉంటుంది, డబ్బున్నది గనుక. కళలపై ప్రేమ ఉన్నది. కృషి ఉన్నది. సమాజంలో మీటింగులు ఏర్పాట్లు చేసేది వీరే. సంఘాలు స్థాపించేది వీరే. వారికి ఉన్న డబ్బుతో పత్రికలను నడుపుతారు. లేకపోతే పత్రికల్ని తమ చేతిలో ఉంచుకొని, సాహిత్య రంగంలో, ఇతర కళారంగాలలో, ఎవరికి తమ ద్వారా పబ్లిసిటి ఇవ్వాలో, ఆదరణ చూపాలో నిర్ణయిస్తారు. సంఘంలో తమకున్న పెద్దరికాన్ని ఈ విధంగా ఉపయోగిస్తారు. అందరూ వీరి చుట్టూ తిరుగుతుంటారు. 'పొలిటికల్ గేమ్స్' వీరికి ఉగ్గుపాలతో పెట్టిన విద్య. ఏ మాటకు ఆ మాట చెప్పుకోవాలి. ముఖ్యంగా అమెరికాలో ఇలాంటి వారు చాలా మంచి పనులు చేస్తారు. కీర్తి కాంక్షతో కళలను అడ్డం పెట్టుకొని గౌరవాలు పొందడం కొంతమందికి ప్రీతి. ప్రజల్లో కళాభిరుచి పెంపొందించేది వీరే. ఆంధ్రప్రదేశ్‌లో, అమెరికాలో వీరి ప్రాబల్యం ఎంతగానో ఉన్నది.

అందర్ని ఆనందపరచే చిత్రకారులకు గుర్తింపు తెచ్చేందుకు పడుతున్న శ్రమకు గాను ఈ పెద్దమనుషులకు సంఘంలో గౌరవం పెరుగుతుంది, వారికి నచ్చిన చిత్రకారులకు ఆదరణ లభిస్తుంది, ఆర్థికంగా. సంఘంలోని వారు చిత్రకళ గురించి తెలుసుకునే అవకాశం కలిగింది అని ఆనందపడతారు. అందుకే ఇటువంటి వారి అవసరం ఉన్నది సంఘానికి.

మరొక రకమైన చిత్రకారులుంటారు. వీరి ధ్యేయం క్షుణ్ణంగా చిత్రకళను అభ్యసించడం. కాలేజీలలో, విశ్వవిద్యాలయాలలో చదివి డిగ్రీలు పొంది, అందరికి నచ్చే మాదిరి చిత్రాలు వేస్తూనే, స్వంత శైలులలోనూ అత్యున్నత స్థాయిలో చిత్రిస్తూ ఎన్నో ప్రముఖ గాలరీలలో ప్రదర్శిస్తూ ఉంటారు. 'గొప్ప' చిత్రకారులు అవ్వాలన్నదే ధ్యేయం.

కళలో అంతస్థులు తెలుసు గనుక 'గొప్ప' అంటే ఏమిటో గ్రహించిన వారు తమ కళను నిష్ణాతులైన విమర్శకులు, ప్రముఖ చిత్రకారులు మెచ్చుకుంటే పరమానంద పడతారు. ఇలాంటి వారే ఉన్నత అంతస్థులలోకి కళను తీసికొని వెళ్ళేది. అందరికి చిత్రకళమీద అవగాహన కలిగిస్తూ, సంఘానికి ఎనలేని సేవ చేస్తారు. కాలేజీలలోనో, యూనివర్శిటీలలోనో ఉద్యోగం చేస్తూ విద్యార్థులకు తమ విజ్ఞానాన్ని, విద్యను అంద చేస్తారు. కళలనే ఆరాధిస్తూ కళకు నీరాజనాలు అందించే స్వచ్ఛంద సేవకులు. వీరి పేర్లు కళారంగంలో చెరగని ముద్రలు. క్రొత్త క్రొత్త పోకడలతో అద్భుతంగా ఉన్నత స్థాయిలో చిత్రిస్తారు. ప్రపంచ మ్యూజియములలో, గాలరీలలో వీరి చిత్రాలే 90% ఉంటాయి. వీరిని 'నేషనల్ లేక జాతీయ చిత్రకారులు' అని అనుకోవచ్చును.

వీరికి పై మెట్టుగా మరొక రకం చిత్రకారులు ఉన్నారు. వీరున్నూ పై వారిలా కష్టపడి చిత్ర కళ నేర్చుకుంటారు. విశ్వ విద్యాలయాల్లో చదువుతారు. తన దేశపు కళను అర్థం చేసికొని ప్రపంచంలో ఉన్న కళారీతుల్ని అవగాహన చేసికొంటారు. జీవిత పరమార్థం చిత్రకళను ఆరాధించడం. కళను ప్రజల్లో ప్రచారం చేస్తారు. ఉపన్యాసాలిస్తారు. కళలపై వ్రాస్తారు. నిరంతర కృషి తప్ప జీవితంలో మరో తలంపులుండవు. ఈ పద్ధతిలో ప్రయాణిస్తున్న వారిని 'ఇంటర్ నేషనల్ చిత్రకారులు' అనుకుందాం. వీరికి చదువు అంటే అమితమైన ప్రేమ. బ్రతకడానికి గాలి ఎలా పీలుస్తామో, అలాగే జీవితంలో ఏదైనా సాధించడానికి చదువు ముఖ్యం అని గ్రహించినవారు. "Reading maketh a man" అన్న నానుడి వీరికే వర్తిస్తుంది. మరొక ప్రత్యేకత ఉన్నది. ఏ ఒక్క కళలోనైనా నిష్ణాతులవ్వాలంటే, ఇతరమైన అన్ని కళారంగాలలోనూ గౌరవింపతగ్గ పరిజ్ఞానం ఉండాలి అన్న పరమ సత్యాన్ని గ్రహించిన వారు వీరే. సాహిత్యం, వేదాంతం, మతం, సంగీతం, నాట్యం, చరిత్ర ఇంకా ఇతర రంగాలలో వచ్చిన పుస్తకాలను చదువుతూ, అవగాహన చేసికుంటూ వాటిలోనే నిమగ్నులవుతారు. ప్రపంచంలో ఏ చిత్రకారుడు వెయ్యని పద్ధతిలో చిత్రించాలని రూబెన్స్, కాండిన్స్కి, గొగాన్, రోషన్‌బర్గ్, యాండి వార్‌హోల్, రాజపుట్, చైనీస్, జపనీస్, సౌత్ అమెరికన్, ఆఫ్రికన్, మెసపటోమియన్ ఇంకా ఇతర ప్రజల చరిత్రలను, కళలను అవగాహన చేసికొని, జీర్ణించుకొని తనదైన సొంత శైలిలో చిత్రాలు వేస్తారు. తర్వాత కళలో నిష్ణాతులు, కళా విమర్శకులు నిర్ణయాలు చేసి ఇది కొత్త శైలి, విశేషమైన చిత్రకళ అని నిర్ధారణ చేస్తారు. అప్పుడు ప్రముఖమైన గాలరీలు పిలిచి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తాయి. ప్రపంచంలోని ముఖ్యమైన మ్యూజియములు చిత్రాలను కొంటాయి. ప్రముఖ పేపర్లలో లండన్ టైమ్స్, న్యూయార్క్ టైమ్స్‌ల వంటి ప్రపంచ ప్రసిద్ధ దినపత్రికలలో రివ్యూలు, వ్యాసాలు వస్తాయి. ఇలా జరగాలంటే ఒక జీవిత కాలం సరిపోదు. బహుకొద్ది మంది చిత్రకారులే – అదృష్టం వరిస్తే – ఇంతటి గౌరవాలను పొందగలుగుతారు. జీవితం ఒక త్యాగం. జీవితాన్ని పణంగా ఉంచి, అనుకోనంత, ఊహించలేనంత మహాగొప్ప చిత్రకారులవ్వాలని జూదంలోకి దిగుతారు. అందులో గెలవడమో ఓడడమో – అంతకు తప్ప మరో మధ్యేమార్గం లేదు. మిగిలిన ఇతర చిత్రకారులందరు మంచిగా, గొప్పగా చిత్రాలు వేసే వాళ్ళగానే మిగిలిపోతారు. అన్ని పర్వతాలు హిమాలయాలు కావు – బహు కొన్ని మాత్రమే అర్హత పొందేవి.

అయితే ఒక పెద్ద చిక్కు ఉన్నది. వీరు వేసే చిత్రకళ అందరికి అర్థంకాదు. ఎందుకంటే అందరికి అర్థం అవ్వాలనే ఉద్దేశ్యంతో వేసినవి కావు. అలాకాకుండ కళలో సాధారణ అభిరుచిగల వారందరికి తెలిసే విధంగా చిత్రిస్తే, విశ్వజనీన భావనాశక్తిని కోల్పోయి చిత్రాలు ఆ కొందరి అభిరుచులకే పరిమితమై, వారి భావాల అంతస్థులలోనే ఇరుక్కుపోతాయని సంశయం. చిత్రకారునిగా తనకు నచ్చిన చిత్రాలు వేస్తారా అంటే అలానూ జరగదు. తన అభిరుచులుకే పరిమితమవుతుందేమో అనే భావన. తన సృజనాత్మక చిత్రకళను చూసే ప్రజానీకానికి గాని, తనకు గాని పరిమితం చేయకుండ చిత్రకళా రంగానికే అంకితం చేస్తారు. అప్పటి వరకు ఉన్న చిత్రకళను తాను చనిపోయే నాటికి కొంతగా పెంచి, చనిపోతారు. చిత్రకళ 'లింకు'లతో చేసిన గొలుసు అని అనుకుంటే అందులోని కొన్ని 'లింకులు' (Links) రెంబ్రాంట్, సిజాన్ లాంటి వాళ్ళవి. అయితే తాను గూడ ఆ గొలుసులోని చివరి 'లింక్' అవ్వాలని. అలా అయితేనే తరువాత వచ్చే తరాల చిత్రకారులు తమ 'లింక్'లను, తన 'లింకు'ను ఆధారంగా చేసికొని, గొలుసును పెంచుతారని ఆశిస్తాడు. ఆ విధంగా కళారంగం విస్తృతమవుతుందని నమ్ముతాడు. ప్రపంచాన్ని క్రొత్త దృష్టితో చూస్తూ, నిరంతర పరిశోధనలో నిమగ్నమవుతాడు. జీవితాన్ని సీరియస్‌గా తీసుకునే వాళ్ళే దగ్గరవుతారు. కొద్దిమందితోనే స్నేహం చేస్తారు. చాలామంది అనుకునేది "ఏవో పెద్దపెద్ద మ్యూజియములలో చిత్రాలు ఉన్నాయని, చాల పత్రికలు గొప్పగా వ్రాసారని, విశేషమైన ఉన్నత గౌరవాలు పొందానని అంతులేని గర్వం" అని. ఇతరులు తనను అపార్థం చేసుకుంటున్నారని తెలుసు. అయినా చేయగలిగిందేమి ఉన్నది? వీరందరి కోసం చిత్రాలు వేయనప్పుడు, వీరి అభిప్రాయాలు తనను అపార్థం చేసికొనే పద్ధతిలో ఉన్నప్పుడు, చిత్రాలపై అవగాహన అసలు లేనప్పుడు వారి అభిప్రాయాలను అంతగా పట్టించుకోనక్కర్లేదు అని తలుస్తారు. వాన ప్రస్థాశ్రమం నుండి సన్యాశాశ్రమానికి ప్రయాణం చేసే వ్యక్తి వెనుక నడుస్తున్న ఎవరో అనే మాటలను, విమర్శలను అంతగా పట్టించుకోరు. చిత్రకారునికి, ప్రజలు రాళ్ళు విసిరి కొడుతున్నట్లుగా వేసే అభాండాలు తగలవు. తన ధ్యేయం ముందుకు సాగడం. తనకు గర్వం లేదు, ఇతర్లను గౌరవించడం నైజగుణమని తెలుసు. అయినా అన్నిటికంటె, అందరి కంటె గౌరవాన్ని ఇచ్చేది చిత్రకళకే. తాను చనిపోయేలోగా, చిత్రకళను వినూత్న పద్ధతుల్లో, ఎవరూ అందుకోలేని శిఖరాలకు ఎత్తి భగవంతునికి హారతి ఇచ్చినట్లుగా భావించడం. అలా చేసినవారు ఎవరెవరో బాగా తెలుసు – మైకలాంజెలో, పికాసో లాంటి వారు, భారతీయ చిత్రకారుల్లో కీ.శే. సూజా, మరొక భారతీయ చిత్రకారుడు మాత్రమే.

### చిత్రాలు - వాటిని చూచే వాళ్ళు

ఇటీవలనే కొంతమంది ఇండియాలోనూ, ఎప్పటి నుండో అమెరికాలో స్థిరపడిన భారతీయులు ధనవంతులుగా గుర్తింపబడుతున్నారు. చిత్రాలను కొనేది డబ్బు ఉన్న వాళ్ళే గదా! వీరిలో రెండు రకాల వారున్నారు. కళలను పోషించేవారు, క్షుణ్ణంగా తెలుసుకున్నవారు, చిత్రకళా రంగంలోని వైవిధ్యాన్ని గుర్తించి గౌరవించేవారు. భారతదేశంలో ఈ మధ్యనే చిత్రకళకు ఆదరణ కల్గుతోంది. ఇది సరిపోదు. అమెరికాలో ఉన్న భారతీయులు కొంటున్నారు. వీరి సంఖ్య అతి తక్కువ. ముఖ్యంగా నేను వ్రాసేది అమెరికాలో, బాగా డబ్బు ఉన్నా చిత్రకళ మీద ఆదరణ చూపని వారిని గురించి. 95% అలాంటివారే అమెరికాలో భారతీయులు.

వీరికి ఉన్న అభిప్రాయం ఏమిటంటే చిత్రాల మీద డబ్బు వెచ్చించడం దండుగమారి పని (డబ్బు వృథా) అని. దానికి కారణం – ముఖ్యంగా తెలుగువారు – నా తరం వారు చదువుకుంటున్నప్పుడు ఆర్ట్ మీద అంతగా చెప్పేవారు స్కూళ్ళలో లేరు. కాలేజీల్లో అసలు లేరు. అందువల్ల కళ మీద ప్రేమ పెంచుకోవడానికి అవకాశం లేకపోయింది. కళలు అపరిచితం మాకు. ఎవరిని తప్పుపట్టవలసిన పనిలేదు. కాని అమెరికాలాంటి దేశంలో ఎన్నో అవకాశాలున్నాయి కళలపై అవగాహన పెంచుకుంటానికి. కంప్యూటరులో తెలుసుకోవచ్చు. లైబ్రరీల నుండి ఎన్నో పుస్తకాలు ఉచితంగా తెచ్చుకోవచ్చు. ఎన్నో మ్యూజియములు, ఆర్ట్ గాలరీలలో చిత్రాలను చూడవచ్చును. చాలా మంది తెలుగువారికి ఇవేమి పట్టవు. ఇండియా నుండి ఎలా వచ్చారో ఆ అభిప్రాయాలతోనే ఉన్నారు – పెద్దపెద్ద ఇళ్ళు, కార్లు, పెళ్ళిళ్లకు, విందులకు బాగా ఖర్చు పెడ్తారేగాని కళల మీద తెలిసింది సున్నా. అదే ఆశ్చర్యం నాకు. డబ్బు ఎలా సంపాదించాలి, ఎలా దాన్ని పెంచుకోవాలి అనే ఉద్దేశ్యంపై ధ్యాస ఉంచినవారే గాని, కళల మీద కానేకాదు. నా చిన్నప్పుడు అనేవాళ్ళు 'హిందూ' ఇంగ్లీషు దిన పత్రిక చదవడం అలవాటు చేసుకుంటే ఇక ఏ పేపరు చదివినా నచ్చదు అని. అలాగే ఇక్కడ ఉన్నవారి పరిస్థితి చిత్రకళ మీద. వారికి తెలిసిన, తెలుగు నవలలపైన ఉన్న బొమ్మలే అసలైన చిత్రకళ అని. అలా నమ్మితే నమ్మవచ్చు – ఎవరు కాదనరు. చిక్కు ఎక్కడవస్తుందంటే, ఇతర్ల ఎవరి చిత్రాలు చూచినా, తమకు నచ్చినా చిత్రాలతోనే పోల్చి చూచి, మిగిలిన వాటిని చిత్రాలుగా గుర్తించరు. పికాసో లాంటి వాళ్ళు వేసిన వాటిని గూడా 'ఏమిటి ఈ గందరగోళం? చిత్రాలా ఇవి?' అని తీసిపారేస్తారు. తెలుసుకునేందుకు కృషి పెట్టరు. వీరి భావన ఏమిటంటే 'మెడిసిన్, ఇంజనీరింగ్ లాంటి డిగ్రీలకు ఎంతో తెలివి కావాలి, కష్టపడి చదవాలి. చిత్రకళకు అంత కృషి అవసరం లేదు. ఎవరైనా సరే చిత్రాలు వేయగలరు, కొద్ది కాలం నేర్చుకుంటే' అని. చిత్రకళ గూడ సంవత్సరాల తరబడి నేర్చుకుంటేనే గాని, డిగ్రీలు రావు అన్న సంగతి తెలియదు. తెలిసినా 'ఆర్ట్ డిగ్రీ'లకు అంత గౌరవం ఇవ్వరు.

వీరి ఇండ్లలో కొన్ని తెలుగు నవలలు, కథల పుస్తకాలు ఉంటాయి. అలంకరణ కోసం ఏవో కొన్ని చిత్రాలు ఉంటాయి. కాని చిత్రకళ మీద పుస్తకాలు ఉండవు. హాండీ క్రాఫ్ట్స్ ఇండియా నుండి తెచ్చినవి ఉంటాయి – టూరిస్టు వస్తువులు. అవే గొప్ప కళాఖండాలుగా ప్రదర్శించి వారి కళాభిలాషలను ప్రదర్శించుకుంటారు. పెద్దగా మరింత పెద్దగా ఉండే చెక్కతో చేసిన దేవుని బొమ్మలు, బెంగుళూరులో చేసే 'ఇన్ లే చెక్క బొమ్మలు' అయితే మరీ గొప్ప. ఎంత పెద్దగా ఉంటే అంత గొప్ప. తలుపు తీయగానే అందరికి కన్పించేవే అవి. లేకపోతే బాతిక్ చిత్రాలో, బంగారంలా మెరిసే రేకు కాగితాలు అంటించే దేవుళ్ళ చిత్రాలు (తంజావూర్ పట్ చిత్రాల్లాంటివి) ఉంటాయి.

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

అంతటితో కళాభిలాష ఆగిపోతుంది. కనుకనే చాలా మంది మ్యూజియమ్స్‌కు, ఆర్ట్‌గాలరీలకు వెళ్ళరు. అక్కడ అంతుపట్టని ఎన్నో అత్యాధునిక చిత్రాలు ఉంటాయి. అవగాహన లేకుండ చూడవలసిన పరిస్థితిలో పడిపోతారు. బాగాలేవు అని అనడానికి ధైర్యం చాలదు. ఎన్నో మిలియన్లు, కొన్ని చిత్రాలయితే వందల మిలియన్లు పెట్టికొన్న చిత్రాలవి. అదీగాక చిత్రకళలో నిష్ణాతులు, మ్యూజియమ్ డైరక్టర్లు, గొప్ప కళా విమర్శకులు అందరు కలిసి ఎంతో ఆలోచించి కొన్న చిత్రాలు బాగాలేదు అని అనడానికి తమకు ఏమి అర్హత ఉన్నది అనే ఉద్దేశ్యంతో మాట మెదపరు. వారికి నచ్చిన కళను వారు ప్రోత్సహించవచ్చు. ఎవరు కాదనరు. తెలిసిన దానిని నమ్మవచ్చు. ఎవరికి ఇబ్బంది లేదు. తమకు తెలిసిందే గొప్ప చిత్రకళ, వారికి అర్థం కానిది చిత్రకళే కాదు అనడం విజ్ఞత అనిపించుకోదు. అది గ్రహిస్తే ప్రపంచంలో వస్తున్న ఎన్నో సృజనాత్మకమైన ప్రక్రియలను చూచి అచ్చెరువందవచ్చును– ఆనందించవచ్చును. ఈ దృక్పథం అలవడితే, చూసే అన్ని వస్తువుల్లో (మానవుడు చేసిన) ప్రకృతిలో ఉన్న ప్రతి సృష్టిలో, కళను చూస్తాం – సమ్మోహితులవుతాం. భగవంతునికి దగ్గరగా తీసికొని వెళ్ళేది కళ – ముఖ్యంగా చిత్రకళ. అందుకేనేమో యూరప్‌లో ఉన్న క్రైస్తవ మత సంబంధిత చిత్రాలు – రూబెన్స్, మైకలాంజలో, లియొనార్డ్ డావిన్సి, టింటరెట్టో, టిషియన్, రఫాయేల్, బోటిసెల్లి ఇంకా ఎంతమందో వందల మంది చిత్రాలు, మన అజంతా, లేపాక్షి, తంజావూరు పట్ పెయింటింగ్స్, సిత్తన్నావసలో; ఈజిప్షియన్ చిత్రాలు.

సౌత్ అమెరికాలోని మాయన్, యాజ్‌టెక్ చిత్రాలు; అన్ని ఖండాల్లో, దేశాల్లో ఉన్న చిత్రకళలు, మానవుణ్ణి తనను తాను మర్చిపోయేట్లుగా చేసి, చరాచర జీవుల భిన్నత్వంలో, నిబిడీకృతమైన ఏకత్వాన్ని, సందర్శింప చేస్తాయి.

**ముగింపు**

చిత్రకారుడు – చిత్రకళ – చూసేవాళ్ళు అనే ముగ్గురి కలయికలో అంతర్గతంగా ఉన్న ఏకత్వాన్ని వివరిస్తూ ఈ వ్యాసం ముగించబడుతుంది. ఈ మూడు ఒక దానితో మరొకటి సంబంధం లేకుండా ప్రయాణం చేస్తాయి. కాని బలమైన అవినాభావ సంబంధం కలిగి ఉంటాయి. ఒకటి లేకపోతే రెండవది లేదు. మూడవది అంతకంటె లేనేలేదు. దీనికి ఒక ఉదాహరణ చెప్తాను. మానవునికి దేహం ఉన్నది. మనసు ఉన్నది. ఆత్మ ఉన్నది. దేహాన్ని ఇల్లుగా చేసికొని మనసు, ఆత్మలు ఉంటాయి కలిసి ఒక కుటుంబంలా. కాని దేని తలపులు దానివి. దేని చేతలు దానివి. మనసు తెలివైనది. అది దాని లక్షణం. తనకు కావలసిన కోరికల్ని, ముచ్చటలను తీర్చుకుంటుంది. భౌతిక దేహంతో పనులన్నింటిని చేయించుకుంటూ. మైసూరు పాకం తినాలంటే మనసు దేహానికి సంబంధించిన నోటితో తిని నాలుకతో రుచులు చూస్తూ. అలాగే సినిమా చూడాలంటే దేహంతో వెళ్ళి, కండ్లతో చూస్తుంది. ఆత్మ అంటుంది – "నాకు మీ ఇద్దరితో (దేహం, మనసు) పనిలేదు. దేహం చనిపోతే నా దోవన నేను ఎగిరిపోతాను – మరొక దేహంలో ప్రవేశిస్తాను. చివరకు పరమాత్మలో లీనమై పోతాను". ఆత్మ విచిత్రమైనది. కలిసి ఉన్న దేహంతో గాని, మనసుతో గాని సంబంధం లేకుండా స్వతంత్రంగా ఆలోచనలు చేస్తుంది – బ్రతుకుతుంది. కాని ఒకటి లేకుండా మరొకటి లేదు. ఈ మూడింటిలో – ఇవన్నీ కలిసి ఉన్నంత కాలం. ఇలానే చిత్రకారుడు, చిత్రం చూసేవాళ్ళు. ఒకరు లేకపోతే మరొకరు లేరు. ఇవన్నీ వేరువేరు అని గ్రహించిన వాడే నిజమైన సృజనాత్మక కళాకారుడు. ఓ రచయిత, ఓ సంగీత విద్వాంసుడు, ఓ నృత్యకారుడు – వీళ్ళందరు, జీవితాల్ని వారి వారి కళలకు అంకితం చేసికొన్న వారే. నిరంతర కృషితో, జీవిత ఆశయాల్ని నావగా చేసికొని యానం చేసేవారే. అలా కాకపోతే సృజనాత్మక కళాకారులు అవలేరు. భగవంతుణ్ణి నిర్గుణుడు, నిరూపుడు అనుకుంటేనే అవగాహన అవడానికి ఆస్కారం ఉంది. ఏ ఫలానా పేరుతోనో పిలిస్తే అనంతుడైన భగవంతుణ్ణి – ఆయన్ని చిన్నవాడినిగా చేసినట్లే అవుతుంది. ఏదో ప్రత్యేకమైన పేరుపెట్టి పిలిస్తే, ఆ పేరులోనే కుదించబడతాడు ఆ అనంతమూర్తి. మన అవసరం కోసం ఆయన్ని బంధించడం – కుదించడం – సబబైనదా? ఆలోచించాలి. చిత్రకళ గూడ అనంతమైన, ఆద్యంతాలు లేని మహత్తర శక్తి. 'రీజినల్' కాదు, 'నేషనల్' కాదు – విశ్వంతో ముఖమైనది, విశ్వజనీనమైనది.

చిత్రకళలోని అంతర్గత శక్తిని చూడాలంటే, రూపరహితమైన ఊహా పూరిత భావనా ప్రపంచంలోకి ప్రయాణం చేస్తేనే గాని సాధ్యపడదు. కళను నిరంతర సాధనతో ఆరాధించడం, కళా రంగంలో నిష్ణాతుడవడం, కళాకారునిగా చనిపోయిన తర్వాత, తన చిత్రకళతోనే చిరకాలంగా బ్రతకాలన్నదే ప్రతివాని కోరిక. ఈ కోరిక తీరుతుందో లేదో ఎవరు చెప్పగలరు? ఇది ఎలాంటిదంటే భగవంతుణ్ణి చేరుకోవాలని భక్తిని ఆధారంగా చేసికొని, భక్తిమీదనే అన్ని ఆశలు పెట్టుకొని, ప్రయాణం చెయ్యడం లాంటిది. భగవంతుణ్ణి చేరుకుంటామో లేదో, ఎవరు చెప్పగలరు? చిరకాలంగా గుర్తింపబడతాడో లేదో చిత్రకారుడు, ఎవరు చెప్పగలరు?

❀ ❀ ❀

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:

Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center ▪ JFK Medical Center
Somerset Medical Center ▪ Muhlenberg Regional Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

## పడమటి సంధ్యారాగం

-- డా. జి.వి.ర్.కె.శర్మ, MD

విశ్వ సాహిత్యం ఎంతో విస్తృతం. ఎన్నో భాషలున్నాయి. ఎంతో సాహిత్యముంది. 'దేశభాషలందు తెలుగులెస్స' అని మనం ఆనందించినా, అన్ని భాషలలోనూ ఉత్కృష్ట రచనలున్నాయి. వాటి గొప్పతనం ఎప్పుడైనా లభ్యమయ్యే తెలుగు తర్జుమాల ద్వారానే తెలుసుకోగలుగుతున్నాం. అసలు తెలుగులోని మొట్టమొదటి (మహాభారత ) కావ్యమే. 'ఆంధ్రావళి మోదముంబొరయ' అనువదింపబడినది. తరువాత తెనిగింప బడిన సంస్కృత కావ్యాలూ, కవితలూ ఎన్నో!

మహమ్మదీయుల పాలనలో పర్షియన్ (లేదా ఉర్దు) భాష మనకంతగా పట్టుబడకపోయినా, ఆంగ్లేయుల ప్రభుత్వంతో ఇంగ్లీషు మనకి బాగా దగ్గరైంది (ప్రాభవంలో ఈనాడు తెలుగునే మించిపోయింది. కాని అది వేరే విషయం ). ఇప్పటికీ విద్యా సంస్థల ప్రణాళికల్లో ప్రఖ్యాత ఆంగ్ల కవితల మచ్చుతునకలు పాఠ్యభాగాలుగా నిర్ణయింపబడడం వలన అందరికీ పరిచితమే.

అయితే సంస్కృత సాహిత్యరత్నాల్ని ఆంధ్రీకరించుకున్నంత ఎక్కువగా ఇంగ్లీషు కవితల్ని తెనిగించుకోలేదు. కాని ప్రఖ్యాత కవితల్ని తర్జుమాచేసి ఒప్పించడం సులభం కాదు. అనువాదం మూలానికి కట్టుబడి ఉండాలి. రాణించాలి. మూలపుటందం చెడకూడదు. ఈ విధంగా చూస్తే స్వతంత్ర రచనలకన్నా, వాటి అనువాదాలే కష్టతరమేమో! పేలవపు స్వతంత్ర రచనలని సహించినా, పేలవపు తర్జుమాలని సహించలేము.

ఇటువంటి క్లిష్టమైన పనిని డా।।రాచకొండ నరసింహశర్మగారు రమణీయంగా సాధించారు. శ్రీ శర్మగారు వైద్యవృత్తిలోనే కాక సాహిత్యప్రవృత్తిలో కూడా చేయి తిరిగినవారు. వారి గేయాలూ, సంప్రదాయ కవితలూ ఇదివరకే సాహిత్యాభిమానుల మన్ననలందుకున్నాయి. 'పడమటి సంధ్యారాగం'లో శ్రీ శర్మగారు మిల్టన్, షేక్స్‌పియర్ మొదలు మెక్‌లీష్, డికిన్‌సన్‌ల వరకూ ఉన్న కొన్ని ప్రఖ్యాత కవితల్ని తెనిగించారు. అందుకై వారు చూపించిన ఉత్సాహమూ, తీసుకున్న శ్రధ్ధా, చేసిన భగీరథ ప్రయత్నమూ, నాకు తెలుసు.

శ్రీ శర్మగారి తెనుగుసేత అన్ని విధాలా ప్రధమ శ్రేణికి చెందినది. కొన్నిచోట్ల అలతి అలతి అచ్చతెనుగు మాటలతోనూ, కొన్నిచోట్ల గంభీర తత్సమ పదాలతోనూ, అన్ని చోట్లా అర్ధవంతంగానూ, సాగిన అనువాదమిది. అక్కడక్కడ మూలం కన్నాసాఫీగా, హృదయంగమంగా ఉందంటే అతిశయోక్తి కాదు. జెరార్డ్ మేన్లీ హాప్కిన్స్ "స్ప్రింగ్ ఎండ్ ఫాల్" చూడండి.

"ఆకుల బంగారాన్ని నేలకు రాల్చుకుని
మోడైపోయిన చెట్లకోసం
ఏడుస్తున్నావా, మార్గరితా?" - అని మొదలూ,

"ఇది మానవజన్మకొక శాపం
నీకోసమే నీ అనుతాపం" - అని ముగింపూ - ఎందుచేతనో, శర్మగారి తెలుగులోని భావోన్మీలనం ఆంగ్లాన్ని మించినదనిపిస్తుంది.

అలానే 'ఎమిలీ డికిన్‌సన్' 'తావెదలిన కడలి' ముగింపు:-

"మా పగలంతయు
అంతులేని రాతిరి పాలగునని
ఏదో ఒక భయమునకే వశమైతిని
నా పుష్పము నేను వలదంటిని
నా తుమ్మెద నేనే పొమ్మంటిని" - ఈ తెనిగింపులో నైరాశ్యం మూలానికి సమ ఉజ్జీగా నిలుస్తుంది. ఇది మూలాన్ని అనుభవిస్తేనే వచ్చిన అప్రయత్న అనువాదం. ఇటువంటివి (తేలిక అనిపించే క్లిష్టమైన రచనలు 'పడమటి సంధ్యారాగం'లో పుష్కలంగా ఉన్నాయి. వీటన్నిటిలో ఆంగ్ల కవితా మాధుర్యాన్ని ఆకళించుకున్న శర్మగారి కవిహృదయం కానవస్తుంది.

ఇవి వచనకవనాను వాదాలలోని వంపుసొంపులు, సంప్రదాయ కవితల్లో కూడా శర్మగారి ప్రతిభ గోచరిస్తుంది. మెథ్యూ ఆర్నాల్డ్ 'డోవర్ బీచ్'లోని మొదటి పంక్తులు చూడండి.

"కడలి శాంతమై యున్నదీ క్రమనిశిని
క్రాలు జలసంధి మీదుగా కలువటేడు" - ఇవి చదువుతూంటే పింగళి-కాటూరి 'తొలకరి' స్మరణకి వస్తుంది. "దినకరుడు శాంతుడై తోచె, దినములింక కురచలయ్యెను చలిగాలి చురుకు హెచ్చె". అలాగే మిల్టన్ "ఆన్ హిజ్ బ్లైండ్‌నెస్"లోని విఖ్యాత చరమపాదం"

They also serve, who stand and wait ని "నిలిచి వేచియుండుట కూడా కొలువెయగును" అని సూటిగా, ఎదలో నాటేలా మలిచారు.

ఇలా ఎన్నయినా ఉదహరించవచ్చు. ఇవన్నీ ఆంగ్ల కవితల్లోని అంద చందాల్ని తెలుగు తీయందనాలుగా మార్చవచ్చునని శర్మగారు చేసిన సప్రమాణిక నిరూపణ. "పడమటి సంధ్యారాగం"వంటి అపురూప ఆంధ్రాంగ్ల కవిత సంకలనాన్ని కళాశాల స్థాయిలో పాఠ్యపుస్తకంగా నిర్ణయిస్తే అటు ఇంగ్లీషు నేర్చుకునే, ఇటు తెలుగు సరిదిద్దుకునే ఆంగ్ల, ఆంధ్ర విద్యార్థులే కాక, సారస్వతాభిమానులందరికీ ఉపయుక్తమూ, స్మరణీయమూ అవుతుంది. ఇటువంటి అపూర్వ రచనను వెలయించిన డా।। రాచకొండ నరసింహ శర్మకారికి హార్దికాభినందనలు.


## This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

### What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

### Feel the difference!

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

### SERVICES

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

## RAJEEV K. UPADYA, DMD

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***



**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

***Capsule (Camera-Pill) Endoscopy***
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

# అమ్మో! తెలుగు వాడు!

డా. సుదర్శన్ రాజ్,
టొరోంటో, కెనడా

మాతృదేశం వదలి దాదాపు ముప్పై సంవత్సరాలైంది. ఐనా మన తెలుగుదేశమన్నా, మన తెలుగు భాషన్నా, మన తెలుగు వారన్నా, తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలన్నా అభిమానం చావలేదు. అది సరికదా! 5, 6 ఏళ్ళ క్రిందట పరదేశం వచ్చి "నేనుతెలుగు మాట్లాడటమే మరచిపోయా" - అని ఏసగా మాట్లాడుతూ ఇంగ్లీషులోనే మాట్లాడే దౌర్భాగ్యుణ్ణి చూస్తే సాచి లెంప కాయకొట్టి "ఆంధ్ర దేశంలో నీ అమ్మతో చెప్పుకో" అన బుద్ధివేస్తుంది. ఒకవేళ అలాగ చేస్తే ఏ తెలుగు వ్యక్తిని చూచినా "అమ్మో! తెలుగువాడు" అని తప్పించుకు తిరుగుతాడేమోనని, కనీసం ఆ ఏసగా మాట్లాడే తెలుగు కూడా మరచిపోయి, "కాకి హంసను అనుకరించబోయి - అటు హంస నడక రాకపోయె, ఇటు కాకి నడక మర్చి పోయె" అన్న గతి పడుతుందేమోనని నాలో నేనే కోపం దిగమ్రింగుకుని" ఏదో పిచ్చివాడు - వాడి బ్రతుకు వాడిని బ్రతకనీలే" అని చాలా మందిని వదిలేశా.

మాతృదేశం వదలినతర్వాత మడికట్టుకోడం మానేశా కాని ఎంత కడుపులో కాల్తున్నా ఇంటికివచ్చి మాశ్రీమతి వండిన ఒకటి రెండు పదార్థాలైనా కడుపునిండా తినేఅలవాటు. మన జీవితాలు మనఒక్కరి మీదే ఆధారపడితే మనం ఇష్టమొచ్చినట్లు తీర్చిదిద్దుకోవచ్చు. కానీ, ముఖ్యంగా ఉత్తరఅమెరికా ఖండంలో పుట్టిపెరిగిన పిల్లలతో మనఆచారాలకి - కనీసం కొన్నిటికైనా -స్వసిచెప్పకతప్పదు.దూరదర్శిని మహత్మ్యమేమిటో కాని మూడేళ్ళవాడికికూడా "చెక్కీ చీజ్", "మెక్డోనాల్డ్స్" వాళ్ళు మంత్రముగ్ధులనుచేసి, కనీసం వారానికోమారైనా వాటికి యాత్రచేయించకపోతేనానెత్తిమీదపెంట్రుకలుండనియ్యడు. ఆమూడేళ్ళవాడు ప్రస్తుతం పదహారేళ్ళయువకుడు గా తయారయ్యేడు.

అవాళ వాడిపుట్టినరోజు.వాడంతటవాడువచ్చి, "డాడ్! లెటజ్ గో టు "ఆంధ్రాపాలెస్" ఫర్ డిన్నర్" అన్నాడు. నాకు రెస్టారెంట్లకి వెళ్ళడం ఇష్టంలేకపోయినా అడక్కడక్క సుపుత్రుడు "మెక్డోనాల్డ్", "పిజ్జా హట్" కాకుండా ఈమధ్యనే తెలుగాయన తెరిచిన "ఆంధ్రాపాలెస్" కి వెళదామంటే సకుటుంబ సమేతంగా వెళ్ళాము. "డికోరం" బాగానే ఉంది. సన్నగా తెలుగుపాటలు వినిపిస్తున్నాయి. మేము కాకుండా మరో రెండు బల్లల దగ్గర మాత్రం - ఇద్దరు తెల్ల భార్యాభర్తలు, మరో బల్ల దగ్గర - ఇద్దరు "ఘనులు" ఉన్నారు. "ఘనులు" అంటే "ఘనా" నుంచి వచ్చినవారని. వారు మాట్లాడుకుంటూంటే అప్పుడప్పుడు "అక్రా" అన్నపదం వినపడ్డంవల్ల "ఘనా" నుంచి వచ్చేరనుకున్నాను. ఆ ఘనులు శుభ్రంగా లాగించేస్తున్నారు. తెల్లదంపతులు మాత్రం "క్లీనెక్సు" ల్లో చీదేస్తూ, "వైన్" త్రాగేస్తూ చాలా అవస్థ పడుతున్నారు.

మేము మానలుగురికీ "వెజ్జీ పళ్ళాలు" (థాలీలు) పురమాయించేము. దాదాపు 20 నిముషాలాగేము. ఘనులున్న బల్లదగ్గరకి సెర్వర్ "లాంబ్ కర్రీ అండ్ పులావ్ సర్" ఎంజోయ్! అని వెళ్ళిపోయాడు. మరో ఐదు నిముషాల్లో మా "వెజ్జీ పళ్ళాలు" వచ్చాయి. అన్ని పదార్థాలు అప్పుడే (వేడి)చేసినట్లున్నారు - పొగలు కక్కుతున్నాయి. కొన్ని కొన్ని గుర్తుపట్టలేక సెర్వర్‌నిపిలచి ఏమేమిటో కొంచెం వివరించమన్నాను. మామిడికాయ పెసరపప్పు, పనసకాయకూర, దొండకాయ వేపుడు, పులుసు, గోంగూరపచ్చడి, పెరుగు, పాయసం, అప్పడం - అని గబగబ వల్లించేడు. "ఆంధ్రమాత" తో మొదలు బెడదామని గోంగూరపచ్చడి కలిపి నోట్లో ముద్దపెట్టుకునేసరికి గూబగుయ్యిమంది. చచ్చేటంత కారం. గబగబ నీళ్ళు తాగి, దాని సంగతితర్వాతచూద్దామని మామిడికాయపప్పు కలిపేను. నిన్నచే సింది మిగిల్తే వేడి చేసేడనుకుంటాను, పాడువాసన.

పనసకాయ కూర రూపం "ఘనులు" తినే "లాంబ్ కర్రీ" రూపం ఒకలాగే ఉండటాననేను తినడానికి "వెన్ చెర్" చేయలేదు. తక్కిన పదార్థాలతో "ఎక్స్‌పెరిమెంట్" చెయ్యడానికి ధైర్యం చాలక పెరుగు అన్నం కలిపి పళ్ళూడేటంత పుల్లగా ఉన్నా, కష్టపడి భోజనం ముగించేను. దైవప్రసాదం మూలాన వచ్చిన "మధుమేహం" వంక పెట్టి పాయసాన్ని "బర్త్ డే బాయ్" కి ఇచ్చేశాను. శ్రీమతి, అబ్బాయి, అమ్మాయి, ఏదో "జోకులు" వేసుకుంటూ పళ్ళాల్లో అన్నీ సగం సగం వదిలి పెట్టారు.

ఇంతలోకే "ప్రొప్రైటర్" అనుకుంటాను - "ఏటండి? భోజనం బాగుందాండి?" అన్నాడు. బుగ్గమీసాలు, "త్రీపీస్‌సూట్", భారీ మనిషి - వచ్చి అడిగేడు.

"చాలా బాగుందండీ" అన్నాను.

"కొత్తగా పెట్టానండి. మీకు తెలిసున్న తెలుగోరికి సెప్పి పంపిస్తూండండి." అన్నాడు

"తప్పకుండా" అన్నా.- మన తెలుగువాడిని మనమే ప్రోత్సహించకుంటే బాగుండదని.

ఆయన "కాష్‌కౌంటర్" దగ్గరకువెళ్ళినరెండునిమిషాల్లో సెర్వరు "76 డాలర్ల 40 సెంట్ల"కు బిల్లు ఇచ్చేడు.

బిల్లు చూడగానే మాత్రం "అమ్మో! తెలుగువాడ" నిపించింది.

ఆ రాత్రి నిద్ర పట్టలేదు. రాత్రి ఒంటిగంటనుంచితెల్లవారేదాకా "బాత్ రూం" లకు "లైనప్పు". ఉదయమే "డ్రగ్ స్టోర్" కెళ్ళి "ఇమ్మోడియం" వేసుకుంటే కాస్త స్వస్తత కుదిరింది.

ఒకనాడు సాయంత్రం "న్యూస్ పేపరు" చదువుతూంటే నాకుర్చీ వెనకాలే జేరి "డాడ్, యువర్ హెయిర్ లుక్స్ గ్రోస్, యూనీడ్ హెయిర్ కట్" అంది మాముద్దుల కూతురు. నిజంచెప్పాలంటే మెడదగ్గర నాలుగు పరకలుతప్పమొత్తమంతాబోడిగుండే. ఇటాలియన్ మంగలాడికి పదిహేను డాలర్లివ్వడం ఇష్టం లేక ఒకసారి ధైర్యం చేసి మాశ్రీమతిని - నువ్వే కొంచెం "ట్రిమ్" చెయ్యమంటే "జిగ్ జాగ్ సూయింగ్" బాగా అలవాటైందనుకుంటాను, ఉన్న నాలుగు పరకలకి ఐదున్నర మెట్లు పెట్టింది.అప్పటినుంచి తోటిమానవుడు బతుకుతాడులే అని ఆ ఇటాలియన్ ఏంటోనియో" దగ్గరకువెళ్ళి "టిప్స్" తో సహా డాలర్లిస్తూ వస్తున్నాను. ఇలాగుండగా ఒకనాడు సాంబం కనపడి, మన తెలుగువాడో "బార్బర్ షాప్" పెట్టాడు, తెలుగువాళ్ళంటే కొంత "కన్సెషన్" ఇస్తాడుట." అని చెప్పిన సంగతి జ్ఞాపకం పెట్టు

కుని తర్వాత నెలలో వెళ్ళాను. "సెలూన్" పేరు "ఆండ్రే బ్యూటీ పార్లర్" (Andre Beauty Parlor).

నన్ను చూడగానే "దిస్ చెయిర్ సర్" అంటూ ఒక కుర్చీ చూపించేడు. కుర్చీలో కూర్చోగానే "డూ యు స్పీక్ తెలుగూ సర్" అన్నాడు.

"ఎస్, ఎస్ - ఐ స్పీక్ తెలుగు" అన్నాను. "హౌ ఎబౌట్ యూ" అన్నాను.

"నేను తెలుగోడినేనండి. నాపేరు శంకరయ్య. ఇక్కడంతా "శామ్" అంటారండి.

మీరు కూడా అట్టనే పిలవండి" (ఆజ్ఞాపించేడు).

"సరే" అన్నాను.

కత్తెర, దువ్వెన తీసుకొని "చక్ చక్" అని చప్పుడు చేస్తూ - అతడి పని మొదలుపెట్టాడు.

"కొంచెం బుర్రొంచండి" అన్నాడు "శామ్".

వంచుచుండగానేఅకస్మాత్తుగానాచిన్నతనంలో "క్షురకర్మ కార్యక్రమం" జ్ఞాపకంవచ్చింది.

"అబ్బాయిగారికి తలమాసిపోయిందండి, క్షవరం చేయించరేటి?" - అంటూ మంగలిఅప్పుడు మా రాముడన్నయ్య నడిగేవాడు.

"ఉండు, ఉండు, అంటూ "బాబ్జీ! ఎక్కడున్నావు? ఇలారా, ఇవాళ బుధవారం, పంచమి. అప్పడొచ్చాడు క్షవం చేయించుకో" అంటూ నన్ను వెతికి అప్పడు దగ్గర కూర్చోపెట్టేవాడు. రాముడన్నయ్య, సుందరం అన్నయ్య, అత్తయ్య వగైరాలు ఆకార్యక్రమానికి "ఆనరరీ అధ్యక్షులు". నేను మా తల్లిదండ్రులదగ్గర ఉండకుండా వీరిదగ్గర ఉండి చదవవలసివచ్చింది. అతిప్రేమగా చూసేవారు. ఒక్కక్షురకర్మవ్యవహారంలో తప్ప. నాకు జుట్టు పొడుగ్గా పెంచి బాగా క్రాఫు దువ్వుకోవాలని సరదా - సినిమా హీరోల్లాగా ఉంగరాలజుట్టు పెంచాలని (ఆ రోజుల్లో ఉంగరాలజుట్టు "విగ్గు" అని తెలీదు). ఈ అన్నయ్యలు నన్ను తీసుకొచ్చి అప్పడి చేతుల్లో పెట్టగానే - దొరికిన చాన్సు పోగొట్టుకోటం ఇష్టంలేక "అబ్బాయి గారు కొంచెం బుర్రొంచండి" అని తను గొంతు కూర్చుని వాడి రెండుకాళ్ళమధ్యగా బుర్రపెట్టి నొక్కిపెట్టి కార్యక్రమం ప్రారంభించేవాడు.

"బాగా అంటకత్తెరవేసేయ్,వెంట్రుకలేకదా! మళ్ళీ వారంలో పెరుగుతుంది" - అనేది ఒకగొంతు.

"మరీ అంటకత్తెరవద్దు, ముందు కొంచెం జుట్టుంచు" - చాలా కంసెషన్ ఇచ్చేవాడురాముడన్నయ్య. ఇంత మంది డైరక్షన్లో నా క్షురకర్మ కార్యక్రమం పూర్తయేది. ఒక "అణా" చేతిలోపెట్టేవాడు.

"ఇదేటి అయ్యగోరూ! బేడ కి తక్కువకు కిట్టదండి" అనేవాడు అప్పడు.

"కుర్రాడికి అంతకంటె ఎందుకు?" అనేవారు.

"అయ్య బాబో! కిట్టదండి" అనేవాడు అప్పడు ఏడుపు మొఖంపెట్టి.

"సరే! నాకు గడ్డం గీసెయ్, బేడ ఇచ్చేస్తా" ననేవాడు సుందరం అన్నయ్య.

ఛాన్సు వదలుకోడం ఇష్టంలేక - "కూర్చోండయ్య గోరు", అనిగడ్డం గీసేసి ఆ బేడపట్టుకుపోయేవాడు. అప్పుడుపెట్టిన "మెట్లు", "గాట్లు" చూసిస్కూల్లో "సోకాల్డుస్నేహితులు" వారము రోజులేడిపించేవారు. కాలేజీలోచేరితే కొంతస్వతంత్రంవస్తుంది కాబట్టి జుట్టుపొడుగ్గా పెంచవచ్చుననుకుంటే, మావంశరక్తంలో దేశభక్తి ఇమడ్డం వల్ల "ఎన్.సి.సి" లో జేరాను. నిజానికి జుట్టు పొడుగు గురించి నిర్బంధాలు లేకపోయినా మా "ప్లెటూన్ ఆఫీసరు" ఎన్.సి.సి. కెడెట్స్ అందరికీ "క్ర్యూకట్" "కంపల్సరీ" అన్నాడు. దానితో పొడుగు జుట్టుకి స్వస్తి చెప్పాల్సివచ్చింది.

క్రమేణా విశ్వవిద్యాలయంలో చదువు, వివాహం, విదేశ యాత్ర, కెనడాలో స్థిరపడ్డం జరిగేయి. స్వాతంత్రం వచ్చింది కదా అని జుట్టు పొడుగ్గా పెంచి ఒకరోజు మా శ్రీమతితో సంప్రదించకుండా మంచి మంగలి షాపుకెళ్ళి "పెర్మ్" చెయ్యమన్నాను. రెండుగంటల్లో "అమోనియా" కంపు కొడుతూ, అద్దంలో చూసుకొని మురిసిపోయి ఇంటికొచ్చేను. "ఎన్.టి.రామారావు జుట్టులాగా ఎంత బాగుందండీ! అంటుందేమోనని మురిసిపోయాను. నన్ను జూస్తూనే శ్రీమతి "ఏమిటండీ? జట్కావాడి జుట్టు లాగ? "కోజాక్" లాగ గుండు ఫాషన్ అయితేను" అంది. అహం దెబ్బతింది. నాజుట్టు కి "పెర్మ్" లో ఉపయోగించిన రసాయనాలు పడ్డట్టు లేదు., క్రమేణా జుట్టు రాలడం, ఊడడం మొదలుపెట్టి రెండేళ్ళలో బోడిగుండైందనే చెప్పాలి. లేదా! మా తాతగారి వారసత్వం వద్దన్నా వచ్చిందేమో!

"థాంక్యూ సర్" - "సెవెంటీన్ డాలర్స్ సిక్స్టీ సెంట్స్" అంటూ కాష్ రిజిస్టర్ రింగ్ చేశాడు - శామ్.

ఉండబట్టక అడిగేశా! "తెలుగు వాడికి కంసెషన్" ఇస్తావని విన్నా!".

"పబ్" లో "హేపీ అవర్" లాగే శుక్రవారం సాయంత్రం "ఆరునుంచి ఏడుగంటలదాకా" నేనూ ఒక డాలరు కంసెషను ఇస్తానండీ! తెలుగోరికైతే రెండు డాలర్లు. మరి నేనూ బతకాలి గదండీ?" అన్నాడు శామ్.

నోరు మూసుకుని "టిప్పు" తో సహా ఇరవైడాలర్లు చెల్లించి "అమ్మో! తెలుగువాడు! మళ్ళీ రాకూడదిక్కడికి" అనుకున్నాను.

ఒక ఆదివారం "కభీ ఖుషీ - కభీ-గమ్" "డివిడి" చూస్తునాము. ఒకే ఊళ్ళో ఉన్నా ఎప్పుడూ రాని "గారీ" అకస్మాత్తుగా ఊడిపడ్డాడు. అసలుపేరు "గౌరీపతి". "గారీ" అయిపోయేడు.- ఫర్వాలేదు. ఆనందరావు - "ఏండీ"; సంధ్యారాణి - "శాండీ", సరస్వతి - "శారా" - అంత మార్పు లేదు.

దాదాపు పదేళ్ళనుండి "రియలెస్టేటు" ఏజెంట్ గా ఉన్నాడు.

పిచ్చాపాటీ మాట్లాడుతూ "బిజినెస్" ఎట్లా ఉంది? అన్నాను. " వానాకాలం చదువులాగా ఉంది" అన్నాడు.

మరి మన తెలుగువాళ్ళు చాలామంది ఉన్నారుకదా! వాళ్ళేమీ నీ ద్వారా కొనడం - అమ్మడం చెయ్యరా? అన్నాను.

కొనడానికైతే "అంకుల్! ఆ ఇల్లు చూపించు, ఈ ఇల్లు చూపించు", "ఇంటర్నెట్" లో కొన్నిళ్ళు చూసేను. - అవి చూపిస్తారా" అంటూ ఒక 50 ఇళ్ళు చూసిన తర్వాతకొందరుకొంటారు. మరికొందరకస్మాత్తుగా "ఫోను" చేసి "అంకుల్" నిన్నసాయంత్రం అలా వెళ్తూంటే ఒక ఇంటిముందు "సేల్ సైన్" చూసి బాగుందని, ఆ ఏజంటుని పిల్చి వెంటనే "ఆఫరు" పెట్టేశాము. మరేమనుకోకండి" అంటారు. అదే అమ్మడానికొస్తే దారేపోయే "చైనా ఏజంటుని" పిల్చి 5% ఇచ్చేసి "లిస్ట్" చేస్తారు. అదే నేనమ్మితే "అర్థ పర్సెంట్" ఇస్తానంటారు.

"అమ్మో! తెలుగువాళ్ళు ! అంతమంచివాళ్ళా " అన్నాను.

"అంతేననుకో" అన్నాడు గారీ.

*****

This page is sponsored by

**COSMIC Stone & Tile Outlet**

Warehouse Outlet – Factory Direct to You
Open Saturday 10 AM – 2 PM
475 Jersey Ave
New Brunswick, NJ 08901
Phone: 732-828-0100
Fax: 732-828-6162
E-mail: sales@stoneandtileoutlet.com
www.stoneandtileoutlet.com
Your one-stop shop for all of your floor & wall needs at warehouse outlet prices.
Granite – Marble – Porcelain – Slate – Ceramic – Onyx – Travertine – Tumbled Stones – Jerusalem Gold
Large inventory of slabs and tiles - 50,000 sq. ft. warehouse - 2000 sq. ft. showroom – hundreds of colors and styles

## GOTRA-ORIGIN AND IMPORTANCE

**-- Dr. Ravindra Nath Guthikonda, Edison, NJ**

Inspired by the scriptures Sanathana Dharma (Eternal Duty) has become a way of life in India. Every Hindu family has also dutifully embraces a Gotra over several millennia. With the migration of people to urban areas and world wide, Gotra has suffered a set back varying from ignorance of its importance, lack of interest in remembering it, to polite ridicule. This small article explains the origin of Gotra and extols its importance [1, 2]

The origin of Gotra can be traced to Indo-Aryans. Although the nativity of Indo-Aryans has not been established, it has been theorized that they were native to India or migrated from the arctic or Lithuania or South Eastern Europe. Comparison of human DNA profile worldwide may settle this issue in the future. Indo-Aryans were nomadic people. Their livelihood and wealth were based on raising the cattle. They moved from place to place to graze the cattle. In order to protect the cattle in harsh weather like cold and rainy seasons they used shelters meaning Gotras in Sanskrit. Because the shelters were very few in numbers, different families had to use the same shelter (Gotra) for their cattle. Because the cattle always got mixed up, disputes arose about the ownership of the cattle. In order to resolve these disputes they have appointed venerable sages as Gotrapathis like Bharadwaja, Sandilya, and Kasyapa. These families have thus adopted these Gothrapathis' names as the names for their Gotras and were so recognized by the other families. As the population increased over the centuries, the originally less fortunate families have also acquired some cattle wealth and livelihood. These families also have been advised by the Gurus, who have been regarded as spiritual leaders and registrars of family's population records as recently as first quarter of 20th Century. These Gurus have also provided with a Gotra name for each family under their guidance. In order to protect the inter-Gotra harmony, Hindus have continued to follow Gotra based social restrictions in marriage alliances and gatherings for religious occasions.

It has been the tradition of the Hindu families to remember the acquired Gotra name and invoke it while remembering the departed elders in the family. It is also the belief of all Hindus that the departed souls of the family's ancestors receive the soul of the newly departed in their genealogical family tree. Since Hindus believe that the ancestral souls of a family ascended to Swargaloka (the heaven), they were all related by a single Gotra name like in a string of pearls. It is thus believed that Gotra protects Swargaloka because different families with different Gotras have their ancestral souls having ascended to Swargaloka.

Whenever devotional or ritual occasions arise, the blessing by ancestors is a part of Hindu ceremonies. At that time, each family invokes its Gotra name to be followed by the given names of the ancestors. It is believed that after the ceremony is completed with their blessings the ancestors ascend back to Swargaloka.

One may wonder about the importance if Gotra when we use the family name to connect ourselves. It is important to know that except for a few dynasties of well to do families, most of the families have had no family name that we use currently. They have been identified for many centuries with Gotra as family name. For example, a person might have been identified as Subbaiah, son of Papaiah, son of Ayyanna, son of Yllamaneedu of Pamidipalla Gotra. In the most recent centuries, migration of people and population explosion necessitated the introduction of new family name to further divide original Gotra families for easier identification purposes. Vast majority of these families have adopted the family names originating from the names of places from which they migrated. Others might have adopted the names of their professions or names of their interest. Thus, most of the Hindu families have been recognized by only Gotra names until such change occurred.

Although Gotra has been sidelined by the more recently adopted family name for identification purposes, Gotra has been commanding more respect than family name in all Hindu religious events because any Hindu family's ancestors can be connected to that family's current generations only with Gotra, but not by the more recently adopted family name.

1. Essentials of Hinduism by Swami Bhaskarananda, copyright by Vedanta Society of Western Washington (USA 2002).

2. Kammavari Charitra by Kotta Bhavaiah Chowdary, Kiran Publications, Guntur, AP, India (1989).

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

****************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

****************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

## మమేకం

ఒక్క దానికే ఎలా తోస్తుంది
అనే వాళ్ళను చూస్తే ఆశ్చర్యమే కాదు
అమితమైన జాలేస్తుంది నాకు
మనచుట్టూ అన్ని దిక్కులా ఆవరించిన
ఈ అద్భుతసౌందర్యాన్ని ఆస్వాదించని వాళ్ళు పాపం!
సాయంసంధ్య తలపైన అర్థరాత్రి అలముకున్న
చిక్కని కాటుక లాంటి చీకటి ఆచ్ఛాదనని
అంచెలంచెలుగా తొలగించుకుని
అరుణారుణ వర్ణంతో ఉదయించే బాలభానుడు!!
ఇక జగన్నాటకానికి రంగం సిద్ధం
ఒకచోట వేడి నిప్పులుమిసే
ఒకచోట మంచులా ఘనీభవించి
మరోచోట కుండపోతగా వర్షించి
లయబద్ధంగా ప్రకృతి సలిపే నాట్యం
ఎంతచూసినా తరగని అద్భుతం
బ్రద్దలయ్యే భూమి సదా ఘోషించే సముద్రం
వింత హొయలతో నర్తించే అగ్నిపర్వతం
ప్రకృతి ముందు మనిషి పసిపిల్లాడిగా మారే వైనం.
పండిన ఆకు రాలటం చిగురు తొడగటం
పూత పూచి కాయలు పండ్లయ్యి బీజాలయ్యే
నియమబద్ధమైన చక్రభ్రమణం!!
పక్షులూ, పూలూ, పసిపాపలూ, పండుముదుసలులూ
అడవులూ, కొండలూ, ఎడారులూ, సముద్రాలూ, జలపాతాలూ,
జలచరాలూ
ఎన్నో ఎన్నెన్నో అనంత కోటి జీవరాశులూ
నిన్ను అనుక్షణం ఆకర్షించటం లేదూ!
కళ్ళెత్తి చూడగానే కనిపించే సూర్యోదయ సూర్యాస్తమయాల
అందాలు
నిండుపున్నమి పండువెన్నెల పలకరింపులూ
ఈ జీవితానికివి చాలవూ!!!! --- రమ మొకిరాల

# SUBRAHMANYAM GANTI

## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# మార్కెట్ సర్వే కథ

-- వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్

నేను అమెరికా వచ్చే దాకా ఈ మార్కెట్ సర్వే అన్న మాట ఇండియాలో ఎప్పుడూ వినలేదు. అంటే, కూరగాయల మార్కెట్, బంగారం మార్కెట్ లాటి మాటలు విన్నాను. మా కాకినాడ ఇంజనీరింగు కాలేజీలో అందరూ కంపల్సరీగా నేర్చుకోవలసిన సర్వే సబ్జెక్టు థీరీ మరియు ప్రాక్టికల్ పాఠాలు భోరుమని ఏడుస్తూనూ, మా పొలాలు కొలవడానికి, ఖాకీ టోపీ పెట్టుకుని "పిట్టల దొర" అనబడే సర్వేయర్ గారి దగ్గరా సర్వే అన్న మాట విన్నాను. కానీ రెండు కలిపి మార్కెట్ సర్వే అంటే ప్రజల అభిప్రాయసేకరణ అని అర్థం అనీ, ఆ అభిప్రాయ సేకరణ వ్యాపార లక్షణాలలో చాలా ముఖ్యమైనది అనీ అమెరికాలోనే నాకు తెలిసింది. ఈ మార్కెట్ సర్వేని ఇండియాలో అన్వయించాలంటే నాకు కాకినాడలో మొట్ట మొదటి రోజు, మొట్ట మొదటి తెలుగు సినిమా ఆట జ్ఞాపకం వస్తుంది.

ఆ రోజుల్లో మొట్ట మొదటి ఆట పెద్ద ఆర్భాటంతో మోర్నింగ్ షో అనగా పొద్దున్న 9 గంటలకి వేసేవారు. నేనొక సారి ఆ షోకి టిక్కట్లు దొరక్క, తరవాతి ఆట, అంటే మధ్యాహ్నం ఒంటి గంట షోకి అర డజను స్నేహితులతో టికెట్ల కోసం లైన్‌లో నుంచున్నాను. ఇప్పుడైనా టిక్కట్ దొరుకుతుందో లేదో అని కొన్ని వందల మంది జనంలో తొక్కిసలాడుతూ ఉంటే, మోర్నింగ్ షో చూసేసి బయటకి వస్తున్న మిత్రుడు సత్తిబాబు, అతని తమ్ముడు మోహన్ కనపడ్డారు. వీళ్ళంతా మా కాకినాడ ఎల్విన్ పేట గేంగ్ వీరులు. ఏ సినిమా అయినా సరే మొట్టమొదటి ఆటకి టిక్కట్లు దొరక్కపోతే, వీళ్ళు ఆ సినిమా హాలు యజమాని ఇంటికి వెళ్ళి నానా గొడవా చేసే వారు.

"ఏరా, ఎలా ఉంది సినిమా" అని సత్తిబాబుని అడిగాను. "తొందరగా చూసెయ్, మళ్ళీ వచ్చేవారం ఉండదేమో" అని అభిప్రాయం వెలిబుచ్చాడు సతిబాబు. అంటే సినిమా అంత చెత్తగా ఉందన మాట. అలాగే మరొక సారి ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ సస్పెన్స్ సినిమా "సైకో" సినిమానుంచి బైటకి వస్తున్న సత్తిబాబుని "ఏరా, ఎలా ఉంది" అని అడిగాను.

"ఎలా ఉండడం ఏమిటి నీ మోహం, ఇదేమైన తెలుగు సినిమాయేటి? హాలీవుడ్ సినిమా కదా. బావుండక చస్తాదా?" అన్నాడు.

"అంటే బావుందంటావ్" అని రెట్టించాను.

"అదే నీతో ఒచ్చిన యెదవ గొడవ. ఇంగ్లీసు సినిమా బాలేదని ఎక్కడా అనకూడదు. పరువుపోద్ది. అర్థమయినా, అవకపోయినా బుర్ర ఊపుకుంటూ మొహంలో ఫీలింగులు సూపెట్టాలి" అని సత్తిబాబు నాకు లోకజ్ఞానం బోధించాడు.

"సరేలే, అసలు సంగతి చెప్పు. ఈ సైకో సంగతేమిటి?' అని రెట్టించాను.

"సినిమాలో పెద్ద సస్పెన్సు, మర్డర్లూ, గయ్యోమని సెవులు బద్దలయ్యేలా మ్యూజిక్కుతో డజను సార్లు సచ్చేంత బయం యేసిందిగా. అంచేత బానే ఉంది. అవునుగాని సత్తిబాబూ, సినిమాలో ఆ హోటెల్ కుర్రాడు, సూడ్డానికి బానే ఉన్నాడు కదా, అన్ని మర్డర్లు ఎందుకు సేసినట్టూ?" అన్నాడు మోహన్ చెమటలు తుడుచుకుంటూ.

"సర్లే, అయన్నీ, ఇవరంగా ఆఖర్న ఆ డిటెక్టివ్ గాడు ఇంగ్లీష్‌లో చెప్పి ఏడిశాడు. మనకేం తెలవలేదు గానీ, సినిమా త్రూ అవుటూ బయపడి సచ్చాం గదా. అదీ ముఖ్యం" అని సమాధానం చెప్పాడు సత్తిబాబు.

ఈ రెండు సంఘటనలు నాకు తెలిసిన మార్కెట్ సర్వేకి ఉదహరణలు. అంటే, ఏదైనా సినిమా బావుందో, లేదో తెలుసుకోడానికి మొదటి రోజు హాలు గేటు దగ్గర కాపలా కాయడం ఆనాటి పద్ధతి.

అదే ఈ రోజుల్లో అయితే, అర డజను వెబ్ సైట్స్ చూస్తే ఏ సినిమా ఎలా ఉందో ఉందో మనమే మార్కెట్ సర్వే చేసుకోవచ్చు. కానీ, తెలుగు టీవీ చానెల్స్ చూసి మటుకు సినిమా బావుంటుందోచ్ అని గెంతులు వేసి మీ ఆవిడని బతిమాలి ఏ సినిమాకైనా తీసుకువెడితే, తరవాత తమరి మొహమే వాస్తుంది. ఆ మాటకొస్తే ఏ తెలుగు సినిమా అయినా సరే, ఎంత చెత్తగా ఉందో చూసి ఆనందించడానికి వెళ్ళాలి కానీ, బావుంటుందని వెళ్ళడం ఏమిటీ, ఎవరైనా వింటే నవ్వుతారు.

నేను గమనించినదేమిటంటే ఈ టీవీ కెమేరా వాళ్ళు మొదటి ఆట వదలగానే బయటకి వస్తున్న ప్రేక్షకుల మొహం మీద మైక్ పెట్టేస్తారు. సినిమా చెత్తగా ఉండి ఏడుపు మొహంతో బయటకి వస్తున్నవాళ్ళందరూ, ఆ టీవి మైక్ చూడగానే మొహం చారెడంత చేసుకుని, మైక్ లాగేసుకుని, "సూపర్, చాల బావుంది, పాటలు బావున్నాయి, సెంటిమెంటు, ఫైటింగులూ, ఏడుపులూ, కామెడీ, ఏక్షనూ, ఫొటోగ్రఫీ అన్నీ బావున్నాయి, మాస్‌కీ, క్లాస్‌కీ కూడా బావున్నాది." అని నోటికొచ్చినట్లల్లా ఆ చెత్త సినిమాని పొగిడి అవతల పారేస్తూ ఉంటారు, టీవీలో చాలా సేపు కనపడాలని. ఒక వేళ ఉన్నమాట చెప్పే మా సత్తిబాబు లాటి వాడు పొరపాటున తగిలాడో, కెమేరా ఠపీమని పక్కకి

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

## DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

New Brunswick: RWJH and St. Peter's University Hospital
Edison: John F. Kennedy Medical Center
Plainfield: Muhlenberg regional Medical Center
Somerset: Somerset Medical Center

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

పోతుంది. అందుకే, టీవీలో ఫిల్మ్ న్యూస్ చూసి తెలుగు సినిమా చూడడం బుద్ధి తక్కువ.

అన్నట్టు టీవీ, కెమేరా అంటే జ్ఞాపకం వచ్చింది. ఈ మధ్య కొత్తగా వస్తున్న ఒక తెలుగు టీవీ గేం షో నాలుగైదు సార్లు చూశాను. మీరందరూ ఊహించినట్టుగానే ఈ టీవీ షో కూడా నాలుగైదు అమెరికన్ టీవీ షోలని, మ్యూజిక్ సహా అనుకరిస్తూ, వాటిని కలగా పులగం చేసి, రంగరించిన "ఒరిజినల్" తెలుగు టీవీ ఆట. ఇందులో రెండు టీములు ఉంటాయి. ప్రతీ టీములోనూ వాళ్ళ కుటుంబ సభ్యులు ఉంటారు. అసలు రూలు ప్రకారం ఏ టీము వారు ఎన్ని ప్రశ్నలకి సరి అయిన సమాధానం చెప్తారో దాన్ని బట్టి వాళ్ళు బంగారం నాణాలు గెలుచుకుంటారు. ఇవి అఫిషియల్ రూల్స్. కానీ, అనఫియల్ రూల్స్ వేరే ఉన్నాయని నా అనుమానం. మొదటి అనుమానం ఏమిటంటే ఒక్క షో నిర్వహించే అమ్మాయి తప్ప పోటీలో పాల్గొనే కుటుంబ సభ్యులలో ఎవరైనా ఏ మాత్రం "చూడబుల్" గా ఉన్నా వాళ్ళు ఈ షోకి పనికిరారు. పైగా వాళ్ళు సాదా చీరలు, చిరిగిపోయిన చొక్కాలు మాత్రమే ధరించవలయును. అసలు ఈ పోటీ ఏ టీము వారు ఎంత తెలివి తక్కువ వారో తెలుసుకోడానికే కానీ వాళ్ళ తెలివితేటలు చాటుకోడానికి కాదని నా రెండవ అనుమానం.

మొదటి సారి ఈ షో చూసినప్పుడు, టైటిల్స్ లో "రాడిక్కాస్ కాస్ట్యూములు, విగ్గు, నగలు, వగలు సప్లయిడ్ బై హోలీవుడ్ టైలర్స్ ఆఫ్ అంబాజీ పేట" అని ఆవిడ ఫేషన్ కన్సల్‌టెంట్ వారి పేరు చూసి, ఈ షో నిర్వహించే ఆవిడ పేరు రాడిక్క అని కనిపెట్టేశాను. ఇటువంటి పేరు ఎక్కడా వినక బహుశా ఏ ఇండోనేషియానుంచో, ఇథియోపియా నుంచో ఆవిడని దిగుమతి చేసుకుని, చీరా, నగలూ, తెలుగు వగలూ పెట్టారేమో అని అనుకున్నాను. అంతే కాదు, పోటీ మధ్యలో 'మీ బార్యా బరతలలో ఎవరు లక్కీ పెర్సను? అనో " మీ పెల్లి అయి ఎన్నాలయింది? అనో "స్వచ్ఛమైన తెలుగు ఉచ్ఛారణ", క్షమించాలి... "స్వచ్‌మయిన తెలుగు ఉత్‌చారణ" తో మాట్లాడడం కూడా ఆవిడ ఇంపోర్టెడ్ సరుకేనేమో అనే నా అనుమానానికి దోహదం చేసింది. మరొక సారి సదరు రాడిక్క గారు "బీ" టీము వారు ఎరవై, అవును, అక్షరాలా ఎరవై గ్రాములు బంగారం గెలుసుకున్నారు" అనగానే నా అనుమానం పటాపంచలైపోయింది. ఎటొచ్చీ "బీ" టీము వారు "గెలుసుకున్నది" అరవై గ్రాములా లేక ఇరవై గ్రాములా నాకు తెలియ లేదు. "ఎరవయ్యో" అంకె గురించి మా లెక్కల మేస్టారు నాకెప్పుడూ చెప్పలేదు.

ఇక అసలు విషయానికి వస్తే, రాడిక్క గారు అడిగిన ప్రశ్న ఒకటి ఇలా ఉంది మల్టిపుల్ చాయిస్ పద్ధతిలో. క్షమించాలి, ఈ మల్టిపుల్ చాయిస్ అనే మాటలకి తెలుగులో ఏమంటారో నాకు తెలియదు. రాడిక్క గారి ప్రశ్న: "ఆంధ్ర రాష్ట్ర అవతరణకి ప్రాణత్యాగం చేసిన వారు ఎవరు?"

ఆ ప్రశ్నకి సమాధానానికి ఆవిడ ఇచ్చిన ఆప్షన్లు.

(ఏ) మహాత్మా గాంధీ

(బీ) ఇందిరా గాంధీ

(సీ) రాజీవ్ గాంధీ

(డీ) పొట్టి శ్రీరాములు

ఇంత క్లిష్టమైన ప్రశ్నకి "ఏ" టీములో పదేళ్ళ అబ్బాయి తీవ్రంగా ఆలోచించి "నాకు మొన్ననే మా స్కూలులో ఈ విషయం చెప్పారు. ఆన్సరు రాజీవ్ గాంధీ" అని చాలా విజయగర్వంతో సమాధానం చెప్పాడు.

"నో, రాజీవ్ గంఢీ ఈజ్ నాట్ ద రైట్ ఆన్సర్" అని రాడిక్క గారు అంగ్రేజీలో అరచి "నౌ, ద ప్రశ్న గోస్ టు "బీ" టీం" అని అటువేపు తన భారీ తలకాయ తిప్పారు, పూర్తిగా శరీరం తిప్పలేక. సదర్ "బీ" టీములో తల పండిపోయి, గడ్డాలూ, మీసాలూ వెలిసిపోయి, మాజీ సినీ నటుడు బాబూ మోహన్ వేలు విడిచిన మేనత్త కొడుకు పోలికలో ఉన్న ఆయన అంతకంటే విజయ గర్వంతో వికటాట్టహాసం చేసి, "ఓస్ ఇంతేనా, నాకు తెలుసు. మన కోసం రాజీవ్ కంటే ముందు ప్రాణత్యాగం చేసినది ఇందిరమ్మ, గరీబీ హటావో" అంటూ ఆవేశపడ్డాడు. నిజానికి ఈ షో బాగానే ఉంటుంది. నాకు తెలియని విషయాలు చాలానే నేర్చుకున్నాను.

ఇలాటి మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలూ, వాటికి రెండు, మూడు తరాల తెలుగు వారి సమాధానాలూ విని, ఆనందం పట్టలేక వెంటనే టీవీ కట్టేసి ఇవాళ మనకి కట్టవలసిన బిల్స్ ఎన్ని వచ్చాయో అని బెంగపడుతూ, బయటకి వెళ్ళి మా మైల్ బాక్స్ చూసాను. ఆశ్చర్యం ఏమిటంటే అ రోజు నా జాతకం బావుందో ఏమిటో తెలియదు కానీ, ఒక్క బిల్లు అయినా రాకపోగా, ఒక పెద్ద కవరు "ప్లీజ్ హెల్ప్" అని పెద్ద అక్షరాలతో ప్రత్యక్షం అయింది. విప్పి చూద్దును కదా, అందులో విశేషం ఏమిటంటే "అయ్యా, కిందటి వారం మీరు తమ క్రెడిట్ కార్డు వాడి, పలానా కూరల దుకాణంలో సబ్బులూ, వంకాయలూ, షాంపూలూ, గులాబీ రంగు చెడ్డీలు మొదలైన సామానులు కొని అందరినీ ఆనందపరిచారు. ఆ సందర్భంగా మీరు ఇందుతో జతపరిచిన


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
GEMOLOGICAL INSTITUTE OF AMERICA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

నలభై రెండు పేజీల మార్కెట్ సర్వే పూర్తి చేసి పంపిస్తే మీకూ, మీ కుటుంబానికి వచ్చే నాలుగు సంవత్సరాలకీ సరిపడ వంకాయలూ, స్టాకులో ఉన్నయెడల గులాబి లేదా మీకు ఇష్టమైన ఇతర రంగుల చెడ్డీలు కానీ తిరుగు టపాలో పంపించగలమని వాగ్దానం చేస్తున్నాం. ఇందులో ఉన్న ప్రశ్నలన్నీ మల్టిపుల్ చాయిస్ కనక మీకు ఎక్కువ టైం వృధా కాదని మా నమ్మకం. ఎందుకైనా మంచిదని స్టాంపు అవసరం లేని కవరు కూడా జత పరిచాం. ఇది వరలో స్టాంపులు పంపించే వాళ్ళం కానీ, మా అనుభవంలో మీ భారతీయులందరూ స్టాంపులు వాడుకొనుటయే కానీ మా మార్కెట్ సర్వేకు స్పదించ లేదు." అదీ ఆ ఉత్తరం సారాశం.

కానీ, ఇలా రెండు, మూడు సార్లు ఆ వస్తువులు కొని, పోస్ట్‌లో మార్కెట్ సర్వే మరియు స్టాంపులు రాగానే, ఆ కొన్నవన్నీ తిరిగి ఇచ్చేసి, మళ్ళీ పెళ్ళాం పేరున అవే కొని, ఇలాటి ఆట నాలుగైదు సార్లు ఆడుకుని, అప్పుడు కానీ మన పవిత్ర భారతీయులు అంతిమ విజయానికి సూచనగా సర్వే పూర్తిచేసి పంపించి, తమకి కావలసిన చెడ్డీలు తెప్పించుకుంటారని ఆ మార్కెట్ సర్వే కంపెనీ వారు ఊహించలేని విషయం. అదే మన సనాతన ధర్మం.

ఒకే రోజు తెలుగులో మల్టిపుల్ చాయిస్ గేం షో మరియు అమెరికా వారి మార్కెట్ సర్వే పద్ధతి చూసి నాకు ఈ రెండు పద్ధతులూ మన తెలుగు సాహిత్యానికి అన్వయిస్తే ఎలా ఉంటుందా అని ఐడియా వచ్చింది. ఎందుకంటే ఈ రోజుల్లో నేను ఏ పత్రికలో చూసినా ప్రతీ రచయితకీ ఏదో ఒక బిరుదో, పేరుకు ముందు విశేషణమో ఉండి తీరుతోంది. ఉదాహరణకి ఒకే ఒక్క కథ వ్రాసిన వారు కూడా "సుప్రసిద్ధ" రచయిత, లేదా "లబ్ధప్రతిష్టులు". ఒక వేళ కథ వ్రాయకపోయినా, వ్రాయలేకపోయినా, కథలు ఎలా రాసి పారెయ్యాలో అందరికీ చెప్పి పారేసేవారు "ప్రఖ్యాత విమర్శకులు", లేదా "అద్వితీయ సాహితీవేత్తలు".

ఈ ఐడియా ఎవరి మీదో ఎందుకు అసలు నా గురించి సాహిత్య ప్రియులు నిఘంగా ఏమనుకుంటున్నారో అని ఒక చిన్న ప్రయత్నం చేద్దామనిపించి ఒక మల్టిపుల్ చాయిస్ ప్రశ్న చేద్దామనుకుటుండగా మా ఆవిడ బంగారం షో కోసం టీవీ ఆన్ చేసింది.

రాడిక్క గారి కట్టుకున్న చీర, వేసుకున్న నగలు చూస్తూ, "అబ్బ, ఎంత బావుందో, ఆ రాధిక ఒంటి మీద కనీసం పది లక్ష రూపాయలైనా ఉంటాయి అన్నీ కలిపి. అందుకే ఆవిడ ఈ షో చాలా బాగా కండక్ట్ చేస్తుంది." అంది మా శ్రీమతి.

"రాధిక ఎవరూ, ఆ యాంకర్ పేరు రాడిక్క కదా" అన్నాను.

"రాడిక్క ఏమిటి, రాడిక్కా, గీడిక్కానూ, మన చిన్నప్పుడు సినిమాలలో హీరోయిన్ వేషాలు వేసేది రాధిక అనీ, అరవమ్మాయి అనుకుంటా" సమాధానం చెప్తూ నా మొహం చూసి "ఏం, మొహం అలా ఉంది?"

"అబ్బే, నా గురించి. అదేలే నా రచనల గురించి మీరు అనగా పాఠకులు ఏమనుకుంటున్నారు? ఒక మల్టిపుల్ చాయిస్ ప్రశ్న తయారు చెయ్యాలని ఆలోచిస్తున్నాను, ఆ బంగారం షో టైపులో " అన్నాను.

"ఓ అదా సంగతి. బాగానే ఉంది సంబడం. నీ గురించిన ఆప్షన్స్ నేను చెప్తాను." అని నా చేతులోంచి పెన్నులాక్కుని బర బరా బరికేసి, ఆ కాగితం నాకిచ్చేసి, మా ఆవిడ నిట్టూరిస్తుంటే మా ఆవిడ వ్రాసి నాకిచ్చిన ప్రశ్న, ఆప్షన్స్ అర్జంటుగా, ఆత్రంగా చదివాను. మా ఆవిడ వ్రాసిన ప్రశ్న: మా వారి మీదా, లేదా.వారి రచనల మీద మీ అభిప్రాయం ఏమిటి?

మా ఆవిడ వ్రాసిన ఆప్షన్స్:

(ఏ) అతడు శుద్ధ రచయిత మాత్రమే.

(బీ) అతడు అర్థం, పర్థం లేని శుద్ధ రచయిత

(సీ) అతడు అర్థం, పర్థం లేని రాతలు రాసే శుద్ధ మొద్దు రచయిత

(డీ) అతడు కనీసం అర్థం, పర్థం లేని రాతలు రాసే శుద్ధ మొద్దు రచయిత కూడా కాదు.

అవి చూసి, నేనింకా గాఢంగా నిట్టూరుస్తూ, "ఈ అమెరికాలో ఎక్కడైననూ గెలవచ్చు కానీ, ఇంట గెలుచుట బహుకష్ట తరము కదా" అని పైకి ఇంటి సీలింగు కేసి చూస్తూ ఉండగా "అన్నట్టు ఈ తెలుగు టీవీ తాలూకు వాళ్ళు, వాళ్ళ ప్రోగ్రాములు ఎలా ఉంటున్నాయో చెప్పమంటూ వారం కితం ఒక మార్కెట్ సర్వే పంపించారు. కానీ వెధవ స్టాంపులు పంపించ లేదు. పెద్ద కవరైనా పంపించ లేదు. అన్నీ మనమే భరించాలి కాబోలు. కనీసం మూడు డాలర్లయినా అవుతాయి. అదే అమెరికా కంపెనీలైతే మీకు డజను కలర్‌ఫుల్ చెడ్డీలైనా వస్తాయి... ఎవడిక్కావాలి ఇలాటి మార్కెట్ సర్వేలూ" అని నాకేసి ఒక చూపు పారేసి, టీవీ కట్టేసి, "ఇలా వచ్చి నాలుగు వంకాయలు తరిగిపెట్టు" అంటూ కిచెన్‌లో కి దారితీసింది మా క్వీన్ విక్టోరియా.

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**

**Emergencies seen promptly**

Convenient Hours

Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.


Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

# Shanthi Travel, Inc.

Ph. 973-423-4444; FAX: 973-423-4459

Shanthitravel_99@yahoo.com

## IN MEMORY OF SHANTHI SRIKONDA

### DECEMBER 27, 1941 - JUNE 11, 2001



Every Mothers' Day, Birthday and
Anniversary
You never wanted any flowers or gifts
It was a flower plant and you always
Said that plants will give flowers
that we can enjoy
Day after day and bring joy and
happiness to all
This is what I remember when
anyone stops and looks at our garden

When we got married your only wish
was to have a
Jasmine flower garland for your hair
Every day on may way home from work
You always were waiting for those flowers
I remember the expression on your face
and the joy that you had with that garland
This is your unique quality and you never
asked for anything more

I was always fascinated with how happy
you were with what we had
You brought all the happiness, prosperity
and contentment when you
Became part of my life and you always had a smile
You were thoughtful, kind and generous to any one who needed assistance
This is the greatest gift that you gave me and keeps me going
Even after six years and make me strong every day
As our grand children grow up I have confidence that
Your wonderful qualities will be part of their daily life.



*Your childhood sweetheart*
*and always loving husband, Satya*

*Shashi, Vijaya and Shanivi*
*Sanjay and Nalin*
*Susheel, Susan, Raina and Vikram*

Mon-Fri: 10 AM – 5 PM; Sat: 10 AM – 12 Noon;
For Emergencies Please Call: 973-423-4444 any time